


22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 19-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 46 రూ॥ 6.00




# ముందు పార్టీ పదవులు.. తర్వాతే కొత్త మంత్రులు!




- ఇప్పుడున్న పరిస్థితుల్లో పార్టీపై అధిష్టానం ప్రత్యేక దృష్టి!
- కేరళ గెలిచిన ఊపును కొనసాగించాలంటే "రోహిన్ రెడ్డి" లాంటి నాయకులతో కొత్త కమిటీ ఏర్పాటు కావాలి.

## రెండేళ్ల ముందే పార్టీ ఎన్నికల కమిటీ ఏర్పాటుకు రంగం సిద్ధం!

## అధిష్టానం వద్ద పీసీసీ ప్రతిపాదన!

## పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అధిష్టానం పరిశీలనలో వున్న "రోహిన్ రెడ్డి" పేరు!

- పార్టీ పరంగా "రోహిన్ రెడ్డి" సేవలు, ఎన్నికల ముందు "రేవంత్" సర్కార్ కు అత్యంత కీలకం.
- గత ఎన్నికల సమయంలో "సీఎం రేవంత్" కు అడుగడుగునా నీడలా నిలిచిన నాయకుడు "రోహిన్ రెడ్డి".

## "రోహిన్‌రెడ్డి"కి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్!

- కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం మూడేళ్ళ పాటు అహర్నిశలు కృషి చేసిన రోహిన్ రెడ్డి.
- సీఎం రేవంత్ రెడ్డికి ఎన్నికల వేళ అడుగడుగునా తోడుగా నిలిచిన రోహిన్ రెడ్డి.
- సీఎం రేవంత్ ఆదేశాలతో పార్టీ కోసం నిద్రహారాలు లెక్క చేయకుండా పనిచేశారు.
- వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ మళ్ళీ గెలవాలంటే "రోహిన్ రెడ్డి" లాంటి వారి సేవలు పార్టీకి ఎంతో అవసరం.
- వచ్చే రెండేళ్లు అటు పాలనా పరంగా, ఇటు పార్టీ పరంగా ఎంతో ఒత్తిడితో కూడుకున్న సమయం.
- టైమ్ పాస్ నాయకులకు కాకుండా పనిచేసే వారికి పార్టీ పదవులు ఇవ్వాల్సిన అవసరం వుంది.
- ఎన్నికల కమిటీ కూర్పు చేసుకోవాల్సిన తరుణం కూడా వచ్చేసింది.
- పార్టీ పూర్తి స్థాయి ఎన్నికల కమిటీ నిర్మాణానికి సమయం ఆసన్నమైంది.
- ఈ సారి గెలుపు బాధ్యతలు బలంగా నిర్వహించే టీమ్ వుండేలా నాయకులను ఎంపిక చేస్తున్నారు.
- వచ్చే ఎన్నికలలో గెలవాలంటే పార్టీ పరంగా ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళే వారు కావాలి.



- రాష్ట్రంలో పార్టీ ప్రక్షాళన కూడా జరగాల్సిన సమయం ఆసన్నమైంది.
- పార్టీ ఎన్నికల టీమ్ ను "సీఎం రేవంత్" ఎంచుకోవాల్సి వుంది.
- మొహమాటాలకు పోతే మొదటికే మోసం వచ్చే పరిస్థితి రావొచ్చు.
- 2023 ఎన్నికల కమిటీ కంటే ఇప్పుడు మరింత బలంగా నాయకులు వుండాలి.
- పార్టీ మళ్ళీ అధికారంలోకి తీసుకు రావాలి అనే పట్టుదల ఉన్నవారు ఎన్నికల కమిటీలో వుండాలి.
- "సీఎం రేవంత్" కు అత్యంత సన్నిహితులు పీసీసీలో ఉండడం మంచిది.
- కీలక నిర్ణయాలు తీసుకునే సమయంలో ఆంతరంగికులు కొంత మంది వుండాలి.

## ఎన్నికల వ్యూహాలు పక్కాగా అమలు చేసే "రోహిన్ రెడ్డి" లాంటి వాళ్లు కావాలి.

- నాయకులు, కార్యకర్తలను ప్రోత్సహించేలా కొత్త కమిటీ కనిపించాలి.
- ఇప్పటి నుంచే బలమైన ఎన్నికల అడుగులు పడాలి.
- వచ్చే ఎన్నికలలో మరిన్ని ఎక్కువ సీట్లు గెలిపించే బలమైన కమిటీ కావాలి.

హైదరాబాద్, నేటిధాత్రి:

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడు రోహిన్‌రెడ్డికి పిపిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి వరించబోతోంది. పార్టీకోసం కొన్ని సంవత్సరాలుగా ఆయన చేస్తున్న సేవలను పార్టీ జాతీయ నాయకత్వం, అధిష్టానం గుర్తించినట్లు తెలుస్తోంది. పార్టీకోసం ఏ పని అప్పగించినా విజయంతంగా పూర్తి చేసే శక్తి సామర్ధ్యాలున్న నాయకుడిగా ఇప్పటికే రోహిన్‌రెడ్డికి పార్టీలో మంచి పేరు వుంది. గత ఎన్నికల సమయంలో ఆయన పడిన శ్రమ పార్టీలోని నాయకులకు, అధిష్టాన పెద్దలకు కూడా తెలిసిందే. సిఎం. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన నాటి నుంచి ఆయన వెన్నంటే వుంటూ పార్టీ కోసం అహర్నిషలు కృషి చేస్తూ వస్తున్నారు. పైగా సిఎం. రేవంత్‌రెడ్డి పిసిసి. అధ్యక్షుడు అయిన తర్వాత అలుపెరగకుండా పార్టీకోసం పనిచేస్తూ వస్తున్నారు. పార్టీ బలోపేతం కోసం ఎంతో కష్టపడుతున్నారు. గత ఎన్నికల సమయంలో ప్రతి విషయంలోనూ సిఎం.రేవంత్‌రెడ్డికి చేదోడు వాదోడుగా వున్న రోహిన్‌రెడ్డి ఇప్పటి వరకు ఎలాంటి పదవులు ఆశించలేదు. పార్టీకి సేవ చేయడం వరకే పరిమితయ్యారు. అయితే మళ్లీ వచ్చే ఎన్నికల్లో పార్టీని తిరిగి బంపర్ మెజార్టీతో అధికారంలోకి తీసుకురావాలన్న లక్ష్యంతో సిఎం. రేవంత్ రెడ్డి వ్యూహారచన చేస్తున్నారు. రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటై రెండున్నరేళ్లు పూర్తియ్యింది. ఇక ఎన్నికలకు మరో రెండున్న సంవత్సరాలు మాత్రమే వుంది.

12 లో



నిష్పక్షపాత వార్తల సమాహారం
నేటిధాత్రి ®
22ND ANNIVERSARY
తెలుగు వార్త పత్రిక
మంగళవారం 19-05-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 43 రూ॥ 6.00








# కేరళ సీఎంగా సతీశన్ ప్రమాణ స్వీకారం













- ఆయనతోపాటు 20 మంది మంత్రులకు అవకాశం
- హాజరైన రాహుల్, ప్రియాంక, ఖర్గే, రేవంత్ రెడ్డి





తిరువనంతపురం,
కేరళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీడీ సతీశన్ కేరళ రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు.
తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గేతో పాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు.
మొత్తం 20 మందితో మంత్రివర్గం ఏర్పాటు అయింది. సతీశన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా, మరో 20 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరిలో 14 మంది తొలిసారిగా మంత్రులుగా బాధ్యతలు చేపట్టడం గమనార్హం.
సామాజిక, ప్రాంతీయ, మిత్రపక్షాల సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని కాంగ్రెస్ అధిష్ఠానం మంత్రులను ఎంపిక చేసినట్లు సమాచారం. దీంతో దశాబ్దం తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) తిరిగి అధికారంలోకి వచ్చింది.
కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రతిపక్ష నాయకుడిగా కార్యక్రమానికి హాజరయ్యారు. అలాగే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.
పార్టీ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. సీఎం సతీశన్ ఆర్థిక, ఓడరేవుల శాఖలతో పాటు పలు కీలక శాఖలను తన వద్దే ఉంచుకునే అవకాశం ఉంది. సీనియర్ కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాలకు హోం శాఖతో పాటు విజిలెన్స్ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని తెలుస్తోంది.
కేరళ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్‌కు రెవెన్యూ శాఖ కేటాయించాలని యూడీఎఫ్ నిర్ణయించినట్లు సమాచారం.
ఇక వీడీ సతీశన్ 1964లో కొచ్చికి సమీపంలోని నెట్టూర్‌లో జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆయన సామాజిక కార్యకర్తగా కూడా గుర్తింపు పొందారు. కేరళ విద్యార్థి విభాగంతో రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన.. తర్వాత యూత్ కాంగ్రెస్‌లో చేరి పార్టీని బలోపేతం చేశారు. ఆపై కాంగ్రెస్‌లో ఒక్కో మెట్టు ఎక్కుతూ ప్రజానేతగా, సంస్కరణాభిలాషిగా ఎదిగారు. 2001లో పరావూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి వరుసగా ఆరు సార్లు విజయం సాధించారు.
2021లో ఆయన రాజకీయ జీవితం కీలక మలుపు తిరిగింది. ఆ ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ విజయం సాధించగా, యూడీఎఫ్ ప్రతిపక్షానికే పరిమితమైంది. అయితే సతీశన్‌ను అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా నియమించారు.
అవినీతి, గోల్డ్ స్మగ్లింగ్ వివాదం, శాంతి భద్రతలు, పరిపాలనాపరమైన వైఫల్యాలపై పినరయి విజయన్ ప్రభుత్వాన్ని అసెంబ్లీలో తీవ్రంగా నిలదీశారు. అందుకే సీఎం ఎంపిక కోసం ఏఐసీసీ పరిశీలకులు నిర్వహించిన అభిప్రాయ సేకరణలో ఎమ్మెల్యేలు, ప్రజలు సతీశన్‌కే మద్దతు తెలిపినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## మోదీకి స్వీడన్ అత్యున్నత పురస్కారం

ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపిన చంద్రబాబు





అమరావతి, నేటిధాత్రి:
ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి స్వీడన్ ప్రభుత్వం అత్యున్నత పురస్కారమైన లిరాయల్ ఆర్డర్ ఆఫ్ ది పోలార్ స్టార్ కమాండర్ గ్రాండ్ క్రాస్’లిను ప్రదానం చేసింది. ఈ పురస్కారం లభించడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోషల్ మీడియా వేదిక ‘ఎక్స్’ ద్వారా ప్రధాని మోదీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రధాని మోదీకి లభించిన ఈ గౌరవం భారతదేశానికి గర్వకారణమని పేర్కొన్నారు.
ప్రపంచవ్యాప్తంగా భారత ప్రతిష్ఠను మరింత పెంచడంలో మోదీ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. అంతర్జాతీయ వేదికలపై భారత్ ప్రభావాన్ని బలోపేతం చేయడంలో ప్రధాని మోదీ విశేష కృషి చేస్తున్నారని వ్యాఖ్యానించారు. స్వీడన్ ప్రభుత్వం అందించిన ఈ పురస్కారం ప్రధాని మోదీకి లభించిన 31వ అంతర్జాతీయ గౌరవమని చంద్రబాబు ప్రస్తావించారు. ఇది వ్యక్తిగత గౌరవం మాత్రమే కాకుండా భారతదేశానికి లభించిన అంతర్జాతీయ గుర్తింపుగా అభివర్ణించారు.

## కేరళ మరింతగా పురోగమించాలి

సీఎం సతీశన్, మంత్రులకు పవన్ అభినందనలు



అమరావతి, నేటిధాత్రి:
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కేరళ నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. కేరళ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వీడీ సతీశన్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.
అలాగే మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదిక ‘ఎక్స్’లో పవన్ కల్యాణ్ పోస్టు చేశారు.
కేరళ నూతన ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని పవన్ ఆకాంక్షించారు. పారదర్శకమైన, ప్రగతిశీల పాలనను అందిస్తూ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు.
“దేవుని సొంత దేశం”గా పేరుగాంచిన కేరళ మరింత అభివృద్ధి, సుసంపన్నత సాధించాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు.



## కేరళలోనూ మహిళలకు ఉచిత బస్సు

- సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక విభాగం
- ఆశా వర్కర్ల గౌరవ వేతనం రూ.3 వేలకు పెంపు
- కేరళ సీఎం సతీశన్ కీలక నిర్ణయాలు

తిరువనంతపురం,
కేరళలోనూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. కేరళ ముఖ్యమంత్రిగా సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన వీడీ సతీశన్ తొలి క్యాబినెట్ సమావేశంలోనే కీలక సంక్షేమ, పాలనా సంబంధిత నిర్ణయాలను ప్రకటించారు. జూన్ 15వ తేదీ నుంచి మహిళలకు కేఎస్‌ఆర్‌టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఉద్యోగాలు చేసే మహిళలు, విద్యార్థినులు, రోజువారీ ప్రయాణికులపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయనున్నట్లు కూడా ప్రకటించారు. వృద్ధుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సీనియర్ సిటిజన్ల హెల్త్‌కేర్, సామాజిక భద్రత, పునరావాసం, సంక్షేమ పథకాలను ఈ ప్రత్యేక శాఖ సమన్వయం చేస్తుందని తెలిపారు. ఆశా వర్కర్ల గౌరవ వేతనాన్ని రూ.3,000కు పెంచుతున్నట్లు సీఎం సతీశన్ ప్రకటించారు. కేరళ హెల్త్‌కేర్ వ్యవస్థలో ఆశా వర్కర్లు చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.
వర్కర్లు, హెల్పర్లకు రూ.1,000 చొప్పున వేతనం పెంచుతున్నామని, పాఠశాలల్లో వంట పనులు చేస్తున్న సిబ్బంది, సహాయక సిబ్బంది, ప్రీ-ప్రైమరీ టీచర్లకు అదనంగా రూ.1,000 వేతన పెంపు ఇస్తున్నట్లు తెలిపారు.
2023 నవ కేరళ యాత్ర సందర్భంగా యువజన కాంగ్రెస్ నేతలపై జరిగిన దాడులపై ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేస్తున్నట్లు కూడా సీఎం వెల్లడించారు. ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజల నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు, జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.
రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై త్వరలోనే శ్వేతపత్రం విడుదల చేస్తామని, రుణాలు, వ్యయం, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై పారదర్శకతకు కట్టుబడి ఉంటామని సీఎం సతీశన్ స్పష్టం చేశారు.

## ప్రమాదాల సమయంలో ‘గోల్డెన్ అవర్’ కీలకం

- తక్షణం స్పందిస్తే ప్రమాదాల నివారణ సాధ్యం
- మాక్ డ్రిల్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి



హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడం, వీలైనంత వరకు ఆస్తి నష్టం జరగకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రపంచ స్థాయి సాంకేతికతతో విపత్తు రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్‌లలో భాగంగా హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్ హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ వద్ద సోమవారం నిర్వహించిన మాక్ డ్రిల్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో విపత్తు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న అత్యుత్తమ విధానాలకు అనుగుణంగా తెలంగాణలో విపత్తు నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని వెల్లడించారు. ప్రకృతి విపత్తులు, అగ్నిప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ మాక్ డ్రిల్ ద్వారా లభించే అనుభవాలతో అధికారులు మరింత బాధ్యతాయుతంగా సేవలు అందించాలని సూచించారు. వరదలు, అగ్నిప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన, శాఖల మధ్య సమన్వయం, ముందస్తు సన్నద్ధత ఎంతో కీలకమని అన్నారు. “ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు మొదటి గంట ఎంతో కీలకం. దానిని ‘గోల్డెన్ అవర్’గా పరిగణించాలి. ఆ సమయంలో సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ అత్యాధునిక పరికరాలను వినియోగించి ప్రజలకు తక్షణ సేవలు అందించాలి” అని మంత్రి పేర్కొన్నారు. అగ్నిప్రమాదాలు, వరదల సమయంలో అన్ని వ్యవస్థలు సకాలంలో స్పందించి ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రమాదం జరిగిన వెంటనే సరైన ప్రాంతానికి చేరుకుని బాధితులకు వైద్య, రక్షణ సేవలు అందించడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు. వరదలు, అగ్నిప్రమాదాలు, ఆకస్మిక ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వేగంగా సహాయక చర్యలు చేపట్టడం, అత్యవసర సేవలను సమన్వయం చేయడం కోసం ఇటువంటి మాక్ డ్రిల్‌లు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. 1908 హైదరాబాద్ మహావరదలు, ఇటీవలి గోదావరి-కృష్ణా వరదలను ప్రస్తావిస్తూ విపత్తుల విషయంలో అప్రమత్తత లేకపోతే ఎంతటి నష్టం జరుగుతుందో చరిత్ర చెబుతోందన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు శిక్షణ పొందిన రెస్క్యూ బృందాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సూచించారు. అడవుల్లో సంభవించే అగ్నిప్రమాదాలు పచ్చదనాన్ని నాశనం చేస్తుంటే, పట్టణాల్లో పెరుగుతున్న అగ్నిప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో అమలు చేస్తున్న రక్షణ చర్యలను అధ్యయనం చేస్తూ తెలంగాణలో అత్యుత్తమ విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందిస్తున్నామని తెలిపారు. మాక్ డ్రిల్‌లో భాగంగా గాలితో నింపే లైఫ్ బోట్లు, నీటిలో చిక్కుకున్న వారిని రక్షించే ఆధునిక సాంకేతిక పద్ధతులు, అత్యవసర తరలింపు చర్యలు, సమన్వయంతో కూడిన రెస్క్యూ ఆపరేషన్‌లను ప్రత్యేక బృందాలు ప్రదర్శించాయి. అనంతరం మంత్రి నెక్లెస్ రోడ్ బోటింగ్ క్లబ్‌ను సందర్శించి రెస్క్యూ కార్యకలాపాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి దాసరి హరిచందన, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, ఎన్‌డీఎంఏ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ (రిటైర్డ్) సుధీర్ బెల్ తదితరులు పాల్గొన్నారు.

## గోవులను తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

డీజీపీ ఆనంద్‌కు ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో గోవులను అక్రమంగా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్‌కు ఆయన బహిరంగ లేఖ రాశారు.
శనివారం రాత్రి గోవులతో వెళ్తున్న లారీని గో రక్షక్ దళ్ కార్యకర్తలు అడ్డుకున్నారని.. దీంతో ఎంఐఎం ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అక్కడకు చేరుకుని ఆ లారీని తీసుకెళ్లడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. “చట్టం అందరికీ ఒకేలా ఉండాలి. హిందువైనా, ఎంఐఎం నాయకులైనా సమానంగా చూడాలి. గోవుల అక్రమ రవాణా చేస్తూ బహిరంగంగా తిరుగుతున్న వారిపై వెంటనే కేసులు నమోదు చేయాలి” అని డిమాండ్ చేశారు.
పోలీసులు రాజకీయ ఒత్తిడికి లోనుకాకుండా పని చేయాలని సూచించారు. “హిందువులపై మాత్రమే చర్యలు తీసుకుంటే ప్రజల్లో అనుమానాలు వస్తాయి. గోమాతను కాపాడాలని చెప్పే ప్రభుత్వం అక్రమ రవాణాను ఎందుకు ఆపడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు’’ అని పేర్కొన్నారు.
ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, తెలంగాణ డీజీపీ వెంటనే ఈ విషయంపై స్పందించాలని రాజాసింగ్ లేఖలో స్పష్టం చేశారు.

## విదేశాల్లో ఉద్యోగాల పేరుతో మోసం

బోర్డు తిప్పేసిన సీడీ దశరథ్ కన్సల్టెన్సీ

హైదరాబాద్, నేటిధాత్రి:
మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. హఫీజ్‌పేట్‌లోని సీడీ దశరథ్ కన్సల్టెన్సీ బోర్డు తిప్పేసింది. విదేశాల్లో ఉద్యోగాల పేరిట నిరుద్యోగులను ముగ్గురు నిందితులు మోసం చేసినట్లు వెల్లడైంది. ఒక్కొక్కరి నుంచి రూ.6 లక్షలు చొప్పున వసూలు చేసినట్లు సమాచారం. నిందితులు అర్చన, సోమశేఖర్, రాజేంద్రప్రసాద్ ప్రస్తుతం పరారీలో ఉన్నారు. వారి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.
బాధితులు ఎంతమంది ఉన్నారనే అంశంపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.



నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



మంగళవారం 19-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 46 రూ॥ 6.00


# అక్షర ప్రగతి పథంలో

## నేటిధాత్రి






పదునైన అక్షరం, చైతన్యవంతమైన భావం ఈ సమాజానికి అవసరమని, కలం, కాగితం చేత పట్టుకొని "నేటిధాత్రి" పత్రిక ప్రయాణం ప్రారంభించి **"22 వసంతాలు".**

తెలంగాణా ఉద్యమాన్ని తన భుజాల మీద మోస్తూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ముందుకు సాగుతోంది. ఉద్యమం కోసం "నేటిధాత్రి" తనకు తాను సర్వస్వం త్యాగం చేసింది.

తెలంగాణా కోసం, ఆత్మ గౌరవం కోసం, తెలంగాణ అస్తిత్వం కోసం "నేటిధాత్రి" అక్షర పోరాటం ముందుండి చేసింది. ఇప్పుడు తెలంగాణ వికాసం కోసం సాగుతోంది. ప్రజా గొంతుకై నిటారుగా నిలబడుతోంది.

అందుకు "నేటిధాత్రి" కోసం ఎందరో **ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, సన్నిహితులు, సమాజ సేవకులు, మేధావులు, వ్యాపారులు, అధికారులు** ఇలా అన్ని రంగాలకు చెందిన సేవాతత్పరులు చేయూతనందిస్తూ వచ్చారు. వాళ్లందరికీ అక్షరాభివందనాలు, కృతజ్ఞతలు.

ఈ మీ సహకారం ఎల్లప్పుడూ ఉండాలని "నేటిధాత్రి" పత్రిక **22 వసంతాల** సందర్భంగా మీ అందరి సహాయ, సహకారాలతో మరింత ముందుకు సాగేలా ఆశీర్వదించాలని...

**అక్షర వేడుకతో...**

మీ

**కట్టా శివ సుబ్రహ్మణ్యం**

CEO, నేటిధాత్రి9 TV

డైరెక్టర్, ధాత్రి గ్రూప్స్

మీ

**కట్టా రాఘువేందర్ రావు**

చీఫ్ ఎడిటర్ - నేటిధాత్రి

CEO, ధాత్రి గ్రూప్స్

## ఎంపీ వద్దిరాజు అధ్యక్షతన మున్నూరుకాపు ఫౌండేషన్

# ట్రస్ట్ బోర్డు సమావేశం

- ఆత్మగౌరవ భవన్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని నిర్ణయం
- విరాళాల సేకరణకు దేశ విదేశాల్లోని ప్రముఖులను కలవాలని తీర్మానం



హైదరాబాద్, నేటిధాత్రి:
వద్దిరాజు రవిచంద్ర అధ్యక్షతన మున్నూరుకాపు ఫౌండేషన్ ట్రస్ట్ బోర్డు సమావేశం సోమవారం హైదరాబాద్ నగర శివార్లలో నిర్వహించారు. కోకాపేటలో నిర్మాణంలో ఉన్న ఆత్మగౌరవ భవన్ (మున్నూరుకాపు టవర్స్) నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. మున్నూరుకాపు సమాజ అభ్యున్నతికి ప్రతీకగా నిలిచే ఈ భవన నిర్మాణానికి గత ప్రభుత్వం కోకాపేటలో 5 ఎకరాల భూమిని కేటాయించిన విషయం తెలిసిందే. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా అత్యాధునిక సదుపాయాలతో టవర్స్ నిర్మించాలని సభ్యులు సూచించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ సలహాదారు, మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, గంగుల కమలాకర్, ట్రస్ట్ బోర్డు సభ్యులు సర్దార్ పుటం పురుషోత్తమరావు, వి. ప్రకాష్, సి. విఠల్, రౌతు కనకయ్య, తూడి ప్రవీణ్, రమేష్ హజారీ, మంగళారపు లక్ష్మణ్, పన్నాల విష్ణువర్ధన్ తదితరులు హాజరయ్యారు.
ఆత్మగౌరవ భవన్ నిర్మాణానికి అవసరమైన నిధుల కోసం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ, విదేశాల్లో నివసిస్తున్న పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, ప్రముఖుల నుంచి విరాళాలు సేకరించాలని సమావేశం తీర్మానించింది.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే దానం నాగేందర్ రూ. 50 లక్షల విరాళాన్ని ప్రకటించగా, ఫౌండేషన్ ఛైర్మన్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆయనకు రశీదు అందజేశారు.
వసుంధరా బిల్డ్ ఎక్స్ ఛైర్మన్, కాపు నాయకులు పోతురెడ్డి రమేష్ బాబు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై గతంలో అందజేసిన రూ. 10 లక్షలకు కొనసాగింపుగా భవిష్యత్తులో మరింత సహాయం



అందిస్తానని ప్రకటించారు.
ఈ సందర్భంగా రమేష్ బాబు ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, గంగుల కమలాకర్‌తో పాటు ఫౌండేషన్ సభ్యులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ రమేష్ బాబును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగసాని నవీన్ పటేల్, జెన్నాయికోడే జగన్మోహన్, బేతంచర్ల శ్రీనివాస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతంను

# మర్యాదపూర్వకంగా కలిసిన జక్కి శ్రీకాంత్

- సిబిల్ స్కోర్ విధానం తొలగించాలని విజ్ఞప్తి
- నల్లబెల్లి గ్రామపంచాయతీకి అధిక సంఖ్యలో రుణాలు మంజూరు చేయాలని కోరిన జక్కి శ్రీకాంత్





హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతంను జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ నేడు హైదరాబాద్‌లోని డిఎస్ఎస్ భవన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.
ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించే రుణాల విషయంలో లబ్ధిదారులను బ్యాంకులు సిబిల్ స్కోర్ పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్న విషయాన్ని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. కార్పొరేషన్ రుణాల మంజూరులో సిబిల్ స్కోర్ విధానాన్ని తొలగించాలని జక్కి శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు.
అలాగే నల్లబెల్లి గ్రామపంచాయతీకి అధిక సంఖ్యలో రుణాలు మంజూరు చేసి పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు.
వినతిపై చైర్మన్ నాగరిగారి ప్రీతం సానుకూలంగా స్పందిస్తూ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు.



## గ్రేటర్ హైదరాబాద్ వైఎంసిఎ ఆధ్వర్యంలో

# ఘనంగా డ్యాన్స్ కాంపిటీషన్

**ప్రముఖ విఘ్నేష్ మాస్టర్, సినీ కొరియోగ్రాఫర్ల సందడి**



హైదరాబాద్, నేటిధాత్రి:
నగరంలోని సికింద్రాబాద్ ఎస్.డి. రోడ్‌లో గల వైఎంసిఎ ఆఫ్ ది గ్రేటర్ హైదరాబాద్ మరియు మై స్టెప్స్ డ్యాన్స్ & ఫిట్‌నెస్ స్టూడియో సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన డ్యాన్స్ కాంపిటీషన్ శనివారం సాయంత్రం ఘనంగా జరిగింది. యువతలో దాగి ఉన్న నృత్య ప్రతిభను వెలికితీయాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ పోటీలకు నగర నలుమూలల నుంచి భారీ సంఖ్యలో నృత్య కళాకారులు, కళాభిమానులు హాజరయ్యారు.
ఈ కార్యక్రమానికి వైఎంసిఎ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఈ. జయకర్ డానియల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మై స్టెప్స్ డ్యాన్స్ & ఫిట్‌నెస్ స్టూడియో నిర్వాహకులు, ప్రముఖ కొరియోగ్రాఫర్ విఘ్నేష్ మాస్టర్ ఈ ఈవెంట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.

### సినీ కొరియోగ్రాఫర్ల సందడి

డ్యాన్స్ పోటీలకు టాలీవుడ్‌కు చెందిన పలువురు ప్రముఖ కొరియోగ్రాఫర్లు ప్రత్యేక అతిథులుగా విచ్చేసి పోటీదారులకు విలువైన సూచనలు అందించారు. కార్యక్రమంలో గణేష్ మాస్టర్, పవన్ కుమార్ సింగ్, నిక్సన్ మాస్టర్, చాంప్ మాస్టర్, శేఖర్ మాస్టర్, కపిల్ మాస్టర్ పాల్గొని ప్రేక్షకులను అలరించారు. తమ అభిమాన మాస్టర్లను ప్రత్యక్షంగా చూసిన యువత ఉత్సాహంగా సందడి చేశారు.

### మొక్కలు బహూకరించి ఘన సత్కారం

కార్యక్రమంలో భాగంగా వేదికపై విచ్చేసిన అతిథులకు నిర్వాహకులు శాలువాలు కప్పి, పర్యావరణ పరిరక్షణకు చిహ్నంగా మొక్కలను బహూకరించి ఘనంగా సత్కరించారు. డ్యాన్స్ రంగంలో ముందుకు రావాలనుకునే యువతకు ఇలాంటి వేదికలు ఎంతో ఉపయోగకరమని, వైఎంసిఎ ఎల్లప్పుడూ సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తుందని నిర్వాహకులు తెలిపారు.
పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎంసిఎ ప్రతినిధులు, డ్యాన్స్ స్టూడియో సభ్యులు, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం హామీల

# అమలులో పూర్తిగా విఫలం

**భవిష్యత్ బీఆర్ఎస్ పార్టీదే : అరూరి రమేష్**

**వర్ధన్నపేట, పర్వతగిరిలో కార్యకర్తల సమీక్షా సమావేశాలు**





వర్ధన్నపేట, నేటిధాత్రి:
వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంతో పాటు పర్వతగిరి మండలంలోని చింతనెక్కొండ గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్షా సమావేశాల్లో వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్ బీఆర్ఎస్ పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమై ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని విమర్శించారు.
వర్ధన్నపేట పట్టణ పరిధిలోని 12 వార్డులతో పాటు పర్వతగిరి మండల స్థాయిలో త్వరలో చేపట్టనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంపై కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.
ఈసారి పూర్తిగా డిజిటల్ విధానంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఒకవైపు సభ్యత్వ నమోదు, మరోవైపు కమిటీల నిర్మాణం చేపట్టి, అనంతరం ప్రతి బూత్ లెవల్ కమిటీకి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.
పార్టీ కార్యకర్తల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ ముందుంటానని అరూరి రమేష్ హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమాల్లో కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ, మండల మాజీ అధ్యక్షులు, పర్వతగిరి మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్, గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈఏపీసెట్-2026లో ఎంజేపీ విద్యార్థుల హవా



- 516 ర్యాంక్ సాధించిన హర్షిణి
- అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో ఐదువేల లోపు ర్యాంకులు
- ఇంజనీరింగ్‌లో పదివేల లోపు ర్యాంకులు

హైదరాబాద్, నేటిధాత్రి:
మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీ విద్యార్థులు ఈఏపీసెట్-2026 ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. అగ్రికల్చర్, ఫార్మసీ, ఇంజనీరింగ్ కోర్సుల కోసం నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షలో 3,781 మంది విద్యార్థులు అర్హత సాధించారు. వీరిలో 46 మంది ఐదువేల లోపు ర్యాంకులు, 178 మంది పదివేల లోపు ర్యాంకులు సాధించారు.
అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో హర్షిణి (516వ ర్యాంక్), కల్పిత (1315), కె. శ్రవణ్ కుమార్ (1377), టి. నవ్య (1692) అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో బి. అనిరుధ్ (3513), జి. వినోద్ కుమార్ (3568), ఎన్. రుషిక్ వర్మ (4433) ర్యాంకులు సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో మొత్తం 1,626 మంది విద్యార్థులు అర్హత సాధించగా, 43 మంది ఐదువేల లోపు, 122 మంది పదివేల లోపు ర్యాంకులు సాధించారు. అలాగే 20 వేల లోపు 247 మంది, 40 వేల లోపు 703 మంది విద్యార్థులు నిలిచారు. ఇంజనీరింగ్ విభాగంలో 2,155 మంది అర్హత సాధించగా, 3 మంది ఐదువేల లోపు, 56 మంది పదివేల లోపు, 167 మంది 20 వేల లోపు, 412 మంది 40 వేల లోపు ర్యాంకులు సాధించారు. విద్యార్థులను, బోధన సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్య కార్యదర్శి బాల మాయాదేవి, ఎంజేపీ కార్యదర్శి బడుగు సైదులు అభినందించారు. గురుకుల విద్యాసంస్థల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ప్రత్యేక శిక్షణకు ఈ ఫలితాలు నిదర్శనమని కొనియాడారు.

## ఈ-గవర్నెన్స్ ద్వారా ప్రజలకు

# మెరుగైన సేవలు

- తమిళనాడు అనుసరిస్తున్న విధానం ఆదర్శనీయం
- రాష్ట్రాలకు కేంద్ర కేబినెట్ కార్యదర్శి సోమనాథన్ సూచన



హైదరాబాద్, నేటిధాత్రి:
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సులభమైన ఈ-గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వ కేబినెట్ కార్యదర్శి డాక్టర్ టీవీ సోమనాథన్ సూచించారు.
సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలతో సమావేశమైన ఆయన.. తమిళనాడు ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ-గవర్నెన్స్ విధానాన్ని ఇతర రాష్ట్రాలు కూడా అధ్యయనం చేసి ప్రజలకు సరళతరమైన సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ-గవర్నెన్స్ విధానాలను వివరించారు. ప్రజలకు పారదర్శకంగా, సులభతరమైన పౌర సేవలు అందిస్తున్నామని, వివిధ శాఖల డ్యాష్‌బోర్డులద్వారా సేవల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అందిస్తున్నామని తెలిపారు.
మున్సిపల్, పరిశ్రమలు, విద్య, ఇంధన, రెవెన్యూ తదితర శాఖల్లో అమలు చేస్తున్న ఈ-గవర్నెన్స్ సేవలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానంపై కేంద్ర కేబినెట్ కార్యదర్శి ప్రశంసలు తెలిపారు.
తమిళనాడు ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాన్ని కూడా అధ్యయనం చేసి ప్రజలకు ఆర్థిక భారం లేకుండా, ఇబ్బందులు కలగకుండా రాష్ట్రంలో ఈ-గవర్నెన్స్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని సీఎస్ రామకృష్ణారావు తెలిపారు.
సమావేశంలో స్పెషల్ సీఎస్ నవీన్ మిట్టల్, ముఖ్య కార్యదర్శులు యోగితా రాణా, శికా గోయల్, సెక్రటరీలు రఘునందన్ రావు, ఈ. శ్రీధర్, అనితా రామచంద్రన్, హౌసింగ్ ఎండీ వీపీ గౌతమ్, సెర్ప్ సీఈఓ దివ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా

## క్రీడా, యువజన వారోత్సవాలు ప్రారంభం

హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా క్రీడా, యువజన వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, ఏపీ జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, మల్‌రెడ్డి రాంరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీ బాలాదేవి తదితరులు పాల్గొన్నారు. ఎల్బీ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన జుంబా కార్యక్రమంలో నేతలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మే




18 నుంచి 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా యువజన, క్రీడా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.
ఈ సందర్భంగా నిర్వహించిన 5 కిలోమీటర్ల వాకథాన్‌ను మంత్రులు జెండా ఊపి ప్రారంభించారు.

# కేదాసి మోహన్ కు అంతర్జాతీయ గౌరవం

- హ్యూమన్ రైట్స్ డిఫెండర్ అవార్డు పొందిన దళిత బిడ్డ!
- కేదాసి మోహన్ కు అవార్డు రావడం జిల్లాకే గర్వకారణం!
- అవార్డు గ్రహీతకు పలువురి అభినందనలు!



వరంగల్, నేటిధాత్రి:
మానవ హక్కుల కార్యకర్త సామాజిక ఉద్యమకారుడు ఎమ్మార్పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ మాదిగకు అరుదైన అంతర్జాతీయ గౌరవం లభించింది. మే 16న గోవా లో జరిగిన అంతర్జాతీయ మానవ హక్కుల కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మానవ హక్కుల పరిరక్షణ కోసం దశాబ్దాలుగా పాటు పడుతూ రైట్స్ కాన్సల్టన్స్ లో హ్యూమన్ రైట్స్ డిఫెండర్ గా మానవ హక్కుల కోసం విశేషంగా కృషి చేస్తున్న నిరుపేద దళిత బిడ్డ కేదాసి మోహన్ సేవలను గుర్తించిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ (ఐహెచ్ఆర్ఎఫ్) 2026 సంవత్సరముకు గాను హ్యూమన్ రైట్స్ డిపెండర్ అవార్డు ఆయనకు అందజేసి సత్కరించారు. వరంగల్ జిల్లా గీసుకొండ మండలం బొడ్డు చింతలపల్లికి చెందిన నిరుపేద దళిత కుటుంబంలో పుట్టినప్పటికీ సామాజిక అంశాలపై పూర్తి అవగాహనతో ఒకవైపు సామాజిక అసమానతలపై పోరాడుతూనే మరోవైపు మానవ హక్కుల పరిరక్షణకు విశేషంగా కృషి చేస్తున్నాడు. (ఐహెచ్ఆర్ఎఫ్) సంస్థ భారత ప్రభుత్వ నీతి ఆయోగ్ ద్వారా అంతర్జాతీయ గుర్తింపు పొంది ప్రపంచ వ్యాప్తంగా న్యాయం, సమానత్వం, మానవ హక్కులు




పరిరక్షణ కోసం కృషి చేస్తున్న వారిని గుర్తించి గౌరవిస్తుంది. కాగా కేదాసి మోహన్ కు ఈ అవార్డు రావడం పట్ల ఆయనకు రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు, మానవ హక్కుల కార్యకర్తలు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. కేదాసి మోహన్ కు అవార్డు రావడం జిల్లాకే గర్వకారణమని, మానవ హక్కుల పరిరక్షణకు ఆయన చేస్తున్న సేవలు ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తాయని వారు తెలిపారు.

# ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రోటోకాల్ ను తిరస్కరిస్తే.. ఊరుకుంటారా...

## కౌన్సిలర్లకు బదులు కాంగ్రెస్ పార్టీ లీడర్స్ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ ఇస్తున్నారు.... రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన మున్సిపల్ కమిషనర్, హౌసింగ్ అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి...మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్ రెడ్డి....



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి అనుచరులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చుకొని, అర్హులు ప్రశ్నించే సరికి బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ఇందిరమ్మ ఇండ్లు ఆపుతున్నారనీ ప్రజల వద్ద కాంగ్రెస్ నాయకులు దొంగ మాటలు చెప్పడం సిగ్గుచేటని బీఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్రెడ్డి మండిపడ్డారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన ఇండ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ఎస్సీ కార్పొరేషన్ ఎంపికల్లో జరిగిన అవకతవకలను నిరసిస్తూ సోమవారం భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా హౌసింగ్ డీఈ అజ్మీర శ్రీకాంత్కు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గండ్ర హరీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మండ్ల పథకానికి సంబంధించిన కార్యక్రమాలు జరుగుతున్నాయని, అయితే తమ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ప్రజల చేత ఎన్నికైన కౌన్సిలర్లమున్నప్పటికీ తమ వార్డుల్లో ప్రజల చేత తిరస్కరించబడి, ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ్యాంగబద్ధమైన ప్రోటోకాల్ ను పక్కన పెట్టి అధికార దాసోహంతో లబ్ధిదారులకు ఇంద్రమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ లు ఇచ్చి శంకుస్థాపనలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఏ అధికారముందని ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్లు ఇస్తున్నారో.. తెలుపాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సంబంధించిన ప్రోటోకాల్ ను ఉల్లంఘిస్తే ఊరుకుంటారా...? తెలపాలన్నారు. ఫిబ్రవరి నెలలో మున్సిపాలిటీ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎలక్షన్ కోడ్) ఉన్నప్పటికీ కొంతమంది కాంగ్రెస్ పార్టీకి నుండి పోటీ చేసిన అభ్యర్థులు ఇందిరమ్మ ఇండ్ల కమిటీలకు సంబంధించిన అధికారిక ఆర్డర్లు, ప్రొసీడింగ్ కాపీలు ప్రజలకు అందజేశారనీ, ఈ చర్య పూర్తిగా ప్రజాస్వామ్య స్ఫూర్తికి, ఎన్నికల నియమావళికి విరుద్ధమైనదని, ఎన్నికల కోడ్లో కూడా అధికార దాసోహన్ని కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉపయోగించడం వలన కొన్ని వార్డుల్లో గెలుపు ఓటములపై ప్రభావం చూపాయన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్లు కాపీలు ఎలా పోయాయో మున్సిపల్ కమిషనర్, హౌసింగ్ అధికారులు తమకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన మున్సిపల్ కమిషనర్, హౌసింగ్ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు కూడా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయని, ఇప్పటికైనా ప్రతి వార్డులో ప్రజల చేత ఎన్నుకోబడిన కౌన్సిలర్లు ఇందిరమ్మ ఇండ్ల కమిటీకి చైర్మన్గా ఉంచాలన్నారు. ఈ అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతమైనట్లయితే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హౌసింగ్ కార్యాలయాన్ని, మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు కట్ల పూర్ణచందర్, మోతే రాజు, భోగం నరేందర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుర్ర సదానందం, వంశీ, జ్యోతుల వెంకటేశ్వర్లు, సనా సుధాకర్, రాజేష్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రత కోసం సమ్మె బాట పట్టిన వీవోఏలు



**జైపూర్, నేటిధాత్రి:** మండలంలోని వివిధ గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న 31 మంది వీవోఏలు తమ ఉద్యోగ సంబంధిత సమస్యలు, న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె బాట పట్టారు.వీవోఏలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం మే 18 న శాంతియుత సమ్మె,ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ మేరకు జైపూర్ ఏపీఎం సి హెచ్.సంతోష్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు.వీవోఏల కు ప్రస్తుతం తగిన గౌరవ వేతనం లేకపోవడం,విధుల నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు అందకపోవడం,ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి అనేక సమస్యలను ఎదుర్కొన్నట్లు వారు తెలిపారు.పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సరైన పరిష్కారం లభించకపోవడంతో ప్రజాస్వామ్య పద్ధతిలో సమ్మె,ధర్నా కార్యక్రమం చేపట్టాల్సి వచ్చిందని పేర్కొన్నారు.వీవోఏల ప్రధాన డిమాండ్లు: వీవోఏలకు నెలకు 26 వేల గౌరవ వేతనం వెంటనే అమలు చేయాలని, వీవోఏలకు హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, శాఖపరమైన అన్ని హక్కులు, భద్రత కల్పించాలని, అవుట్ సోర్సింగ్ వీవోఏల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని,విధుల నిర్వహణకు అవసరమైన ట్యాబ్ సౌకర్యాలు కల్పించాలని,వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సెర్ప్ ప్రతినిధులతో చర్చలు జరిపి న్యాయమైన పరిష్కారం చూపాలని వారు పేర్కొన్నారు.అధికారులు తమ న్యాయమైన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి,సమ్మె కార్యక్రమానికి సహకరించి,వీవోఏలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి. సర్పంచ్ మందుల నాగయ్య.



**కోదాడ, నేటిధాత్రి:** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని సోమవారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడుతూ. ప్రభుత్వ బడులలో ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ యూనిఫామ్ లు మరియు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా అర్హులైన ఉపాధ్యాయులు బోధిస్తున్న ప్రభుత్వ పాఠశాలలోనే తన పిల్లలను చేర్పించి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ర్యాంకులు కూడా కైవసం చేసుకుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ బడులకు పంపకుండా ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని సర్పంచ్ నాగయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం గ్రామ పాఠశాలకు నూతన అడ్మిషన్లు ఆత్కూరి రిషియ తండ్రి బ్రహ్మం, ఎస్.కె అఫీనా తండ్రి రఫీ, లు చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోదాడ సొసైటీ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ ఇర్ల జయసింహారెడ్డి, గ్రామ వార్డు మెంబర్లు వంశీ, రమాదేవి, నాగ శేషు వేణుమాధవ్ గఫర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం



## పరామర్శించిన చికెన్ సెంటర్ ఓనర్ ద్యాగం ప్రతాప్,శివాజీ

**దుగ్గొండి, నేటిధాత్రి:** దుగ్గొండి మండలం గిర్నిబావి గ్రామంలోని ముర్గీవాల చికెన్ సెంటర్లో పనిచేసే తొగర్రాయి గ్రామానికి చెందిన ఆవుల రమేష్ అనారోగ్యంతో ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న చికెన్ సెంటర్ ఓనర్ ద్యాగం ప్రతాప్, శివాజీ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో సర్పంచులు రాస రమ చేరాలు, బండారి రమేష్, కూరతోట స్వప్న సురేష్, సీనియర్ నాయకులు ఆవుల నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ కొత్తకొండ రవివర్మ, నాయకులు బండారి ప్రకాష్, అల్లాపురం ప్రదీప్, గ్రామస్తులు కొనుకటి రమేష్, శ్రీనివాస్, పల్నాటి నర్సింహస్వామి, ఆవుల సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల టాప ర్లకు ఘన సన్మానం

## బాలికల పాఠశాల విద్యార్థి బాసని అన్వితను డీఈవో ఘన సన్మానం




**శాయంపేట, నేటిధాత్రి:** పదవ తరగతి పరీక్ష ఫలి తాల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను హనుమకొండ జిల్లా డీఈవో ఘనంగా సత్కరించారు. మొదటగా మండలంలోని జెడ్పి హెచ్ఎస్ బాలికల పాఠశా లలో మండల మొదటి ర్యాంకు సాధించిన బాసని అన్వితను జిల్లా కలెక్టర్ ఆఫీసులో సత్కరించారు అదేవిధంగా జెడ్పిహెచ్ఎస్ విద్యార్థి ఎండి రేష్మ, జడ్పీ హెచ్ఎస్ బాలుర పాఠశాల బాసని నిఖిల్ కలెక్టర్ కార్యాల యంలో సత్కరించారు. డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలను బలోపేతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కంకణం కట్టు కున్నారు. ప్రతి విద్యార్థి మీద ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలకు అధిరోహించేటట్టు చేసే గురువు ఉపాధ్యా యు దని కొనియాడారు. జిల్లాలోని 14 మండలాల లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను 99 రోజుల భాగంగా భాగంగా విద్యావారోత్సవాలను నిర్వ హించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థు లను సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలోజిల్లా డీఈ వో ,ఎంఈఓ బిక్షపతి, సంఘ నాయకులు,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఫోరెన్సిక్ సైబర్ సెక్యూరిటీలో మాస్టర్స్ పట్టా పొందిన పెద్దారపు ప్రజ్వల

## న్యూ జెర్సీ సెయింట్ పీటర్స్ యూనివర్సిటీలో ప్రజ్వల ప్రతిభ...ఆనందం వ్యక్తం చేసిన ప్రజ్వల తల్లిదండ్రులు....



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణానికి చెందిన పెద్దారపు ప్రజ్వల అమెరికాలోని న్యూ జెర్సీలో గల ప్రఖ్యాత సెయింట్ పీటర్స్ యూనివర్సిటీలో ఫోరెన్సిక్ సైన్స్ సైబర్ సెక్యూరిటీ విభాగంలో ప్రతిభ కనబరిచి మాస్టర్స్ పట్టా సాధించింది. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పట్టా ఇచ్చి ఘనంగా సత్కరించారు. దీంతో ప్రజ్వల తల్లిదండ్రులు పెద్దారపు రమేష్, రాధ ఇతర కుటుంబ సభ్యులు హర్షాన్ని వ్యక్తం చేస్తూ సంతోషాన్ని పంచుకున్నారు.విదేశాల్లో ఫోరెన్సిక్ సైన్స్ లో మాస్టర్స్ పట్టా సాధించిన అది కొద్ది మందిలో ప్రజ్వల ఒకరు. ప్రజ్వల ఏడవ తరగతి వరకు నర్సంపేటలో, ఇంటర్ వరకు వరంగల్ లో, ఫోరెన్సిక్ గ్రాడ్యుయేషన్ మధుర ఉత్తర ప్రదేశ్ లో అభ్యసించింది అనంతరం ఫోరెన్సిక్ లో ఉన్నత విద్య అభ్యసించడానికి అమెరికాలోని న్యూ జెర్సీ లో గల సెయింట్ పీటర్స్ యూనివర్సిటీ అడ్మిషన్ ఇవ్వగ ప్రతిభ కనబరిచి మాస్టర్స్ పట్టా పొందడం గర్వించదగింది.

# ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కరించాలి



## ప్రారంభమైన ఐకెపి వివోఏల సమ్మె.... సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్....

**చేవెళ్ల, నేటిధాత్రి:** వివోఏల రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు చేవెళ్ల పట్టణ కేంద్రంలో వివోఏల సమ్మె ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, ఐకెపి వివోఏ మండల సలహాదారులు చంద్రశేఖర్ మాట్లాడుతూ వివోఏల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి అనేక దఫాలుగా వివిధ రూపాలలో సమస్యలను విన్నవించామని, అయినా ప్రభుత్వం సమస్యలుపరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. వివోఏ రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో సమ్మె నిర్వహిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో వివోఏలకు అనేక హామీలు ఇచ్చిందని ప్రభుత్వం ఏర్పడి 28 నెలలు పూర్తయిన నేటికీ ఒక్క సమస్య కూడా పరిష్కారం చేయలేదని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే కనీస వేతనం 26 వేలు నిర్ణయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, అర్హులైన వివో ఏ లను సీసీలుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, ప్రమాద బీమా కల్పించాలని తదితర సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి వివోఏ సంఘం చేవెళ్ల మండల అధ్యక్షురాలు కవిత ప్రధాన కార్యదర్శి ఆలూరు ప్రమీల, కోశాధికారి జ్యోతి వివో ఏ లు శంకర్, సుజాత, ప్రేమలత, అమృత, నిర్మల సల్మా అస్రా బేగం లలిత స్వప్న హేమలత కవిత, లలిత, సుశీల,తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో వరదలపై ఎన్డీఎంఏ మాక్ డ్రిల్





**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా పరిధిలోని కాళేశ్వరంలో గోదావరి నదిపై వరదలు సంభవించిన సందర్భంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, సహాయక చర్యలపై ప్రజలకు సిబ్బందికి అవగాహన కల్పించే ఉద్దేశంతో జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆదేశాల మేరకు మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది.
ఈ మాక్ డ్రిల్ను ఎస్డీఆర్ఎఫ్, రెస్క్యూ బృందాలు, ఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖ పోలీస్ శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి పాల్గొని మాక్ డ్రిల్ను పరిశీలించారు. వరదల సమయంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించడం, గాయపడిన వారికి తక్షణ వైద్య సహాయం అందించడం, సమాచార వ్యవస్థలో సమన్వయం వంటి అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ గారు మాట్లాడుతూ, వర్షాకాలంలో వరదల ప్రమాదం అధికంగా ఉండే ప్రాంతాల్లో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తే ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రజలు కూడా అధికారుల సూచనలను పాటిస్తూ పోలీస్ రెస్క్యూ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా విపత్తు నిర్వహణలో శాఖల మధ్య సమన్వయం మరింత మెరుగుపడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తంగళ్ళపల్లి మండలంలో పలు గ్రామాలలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ....





**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం లోని. పలు గ్రామాలపార్టీ నాయకుల గ్రామ సర్పంచుల గ్రామ శాఖల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేస్తూ. అత్యవసర పరిస్థితులలో. పేదవాళ్లు కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా వైద్యం చేయించుకునే స్తోమత లేకపోవడంతో పేద వాళ్లకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రికార్డు స్థాయిలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగిందని. ప్రజారోగ్య పరిరక్షణ ప్రజా ప్రభుత్వం తొలి ప్రాధాన్యమని అనారోగ్యంతో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు అండగా నిలుస్తుందని. అనారోగ్యంతో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు అండనిస్తుందని పేదవాళ్లకు కార్పొరేట్ ఆసుపత్రిలో కూడా వైద్యం చేయించుకునేందుకు వీలుగా. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రికార్డు స్థాయిలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేయడంజరిగిందని. తెలియజేస్తూ. తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలో. రేగుల లచ్చవ్వకు. 17.000. రూపాయలు. ముత్తయ్య కు. 6000 రూపాయలు. తంగళ్ళపల్లి మండలం ఇందిర నగర్ గ్రామంలో. ఆకుల దివ్య కు. 55000. రూపాయలు. నల్ల నాగరాణికి. 20000. రూపాయలు. తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామంలో. రాగుల నవ్వకు. 13500. రూపాయలు. పయ్యావుల మల్లవ్వకు. 15000. రూపాయల ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేస్తూ కొండంత అండగా మారిందని. అనారోగ్యంతో చితికిపోయిన కుటుంబాలకు అండ ఇస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు రావడానికి కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్ కి సిరిసిల్ల నియోజకవర్గ.కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగంప్రవీణ్ కి. మండలంలోని పలు గ్రామాల లబ్ధి దారులు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో నేరెళ్ల గ్రామ సర్పంచ్ పొన్నం లచ్చయ్య. గ్రామ శాఖ అధ్యక్షులు కోల శంకర్. తంగళ్ళపల్లి మండల అంక్సాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు సంధ్య వేణి అంజయ్య. నాయకులు ఉపాధ్యక్షులు రాజేశం. ప్రధాన కార్యదర్శి కంకణాల లక్ష్మణ్. డైరీ శ్రీనివాస్ రెడ్డి. ఇందిరానగర్ గ్రామ శాఖ అధ్యక్షులు చిట్యాల నాగరాజు. గ్రామ సర్పంచ్ చిట్యాల దేవేంద్ర వెంకన్న. చిలుకల పెల్లి భాను అల్లపు నరేష్. నేరెళ్ల గ్రామ సర్పంచ్ పొన్నం లక్ష్మణ్. వార్డు మెంబర్లు పొన్నం సత్యనారాయణ. గొర్రె ఎల్లయ్య. కాంగ్రెస్ నాయకులు కోలా ఆనంద్. కుల సురేష్. పసుల దేవయ్య. గొర్రె బాబు. రడశీ.లక్ష్మీ.నరసింహం. వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్ పి ఆర్ డి జిల్లా వికలాంగుల సంఘము అధ్యక్షులు రాజనామ



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షులు ప్రభు స్వామి తనపదవి కి రాజనామ చేశానని సే ల్ 9490011618తెలిపారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా ఏర్పాటు అయిన పుటి నుండి ఎన్ ఆర్ డి వికలాంగుల సంఘంలో జిల్లా అధ్యక్షులుగా ఉన్న సమయములో వికలాంగులకు సేవలు అందిం ఛానని చెప్పారు ఎన్ పి ఆర్ డి వికలాంగుల సంఘాని కి నాకు ఎలాంటి సంబందాలు ఉండవని చెప్పారు ఈ విషయం వనపర్తి జిల్లా వికలాంగులు గమనించాలని ప్రభు కోరారు

# యోగ,వాక్ చేయడం వలన మరింత ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవచ్చు



**నడికూడ, నేటిధాత్రి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో బాగంగా నడికూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయం దగ్గర 2 కేఎం వాక్ థాన్ కార్యక్రమాన్ని తహసీల్దార్ రాణి,ఎంపిడిఓ రామక్రిష్ణ జెండా ఊపి ప్రారంభించారు. 2 కేయం వాక్ థాన్ తో పాటు యోగ కూడ చేయడం జరిగింది. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ యోగ చేయడం వలన మనం ఎంతో ఆరోగ్యంగా ఉండవచ్చని, మన ఆయుష్షు మనమే పెంచుకోవచ్చు, ప్రతిరోజు మన ఆరోగ్యం కొరకు 45 నిమిషాలు అయిన సమయం కేటాయించాలని,అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని, ప్రైవేట్ పాఠశాలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలకు మీ పిల్లలను పంపాలని, ప్రభుత్వ పాఠశాల లొ ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, ఉచితంగా పుస్తకాలు, బట్టలు,మధ్యాహ్నం భోజనం కూడ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ రవిబాబు, ఎస్సై పవన్,ఎంపీ ఓ మార్గవి రెడ్డి,డిటి సత్య నారాయణ, ఆర్ ఐ శంకర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పెద్ద బోయిన రవీందర్ యాదవ్,వివిధ గ్రామాల సర్పంచ్లు,బోగి శ్రీలత,ఓదెల శ్రీలత,రాజా జగత్ ప్రకాష్, వార్డు సభ్యులు అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,గ్రామ పాలన అధికారులు,ఫి జికల్ డైరెక్టర్ శివ,కార్యాలయ సిబ్బంది యువకులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.




# పెద్దికి సెన్సార్ క్లియరెన్స్

## 3 గంటల రన్‌టైమ్ అంటూ ప్రచారం




రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా రస్టిక్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' విడుదలకు సిద్ధమవుతోంది. వృద్ధి సినిమాస్ పతాకంపై నిర్మాత వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రం తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని విడుదల దిశగా మరో అడుగు ముందుకు వేసింది. చిత్రానికి సెన్సార్ బోర్డు నుంచి అధికారిక క్లియరెన్స్ లభించినట్లు సమాచారం.

ఇప్పుడీ సినిమాకు సంబంధించిన రన్‌టైమ్ సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా కమర్షియల్ సినిమాలు రెండున్నర గంటల లోపే ఉండేలా దర్శకులు ప్లాన్ చేస్తుంటారు. అయితే 'పెద్ది' విషయంలో దర్శకుడు బుచ్చిబాబు కథపై పూర్తి నమ్మకంతో భారీ నిడివిని ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రం దాదాపు 3 గంటల 9 నిమిషాల (189 నిమిషాలు) రన్‌టైమ్‌తో సెన్సార్ పూర్తి చేసుకుందని సమాచారం. 'రంగస్థలం' తర్వాత రామ్ చరణ్ కెరీర్‌లో ఇంతటి సుదీర్ఘ నిడివితో వస్తున్న సినిమా ఇదే కావడం విశేషం.

సినిమాలో భావోద్వేగాలు, యాక్షన్ ఎలిమెంట్స్, కథలోని తీవ్రత ప్రేక్షకులను పూర్తిగా కట్టిపడేస్తాయని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది. ఎక్కడా కథ నెమ్మదించకుండా స్క్రీన్‌ప్లేను బుచ్చిబాబు ప్రత్యేకంగా డిజైన్ చేసినట్లు తెలుస్తోంది.

1980ల గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ పవర్‌ఫుల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాలో గ్రామీణ జీవన విధానం, క్రీడా సంస్కృతి, భావోద్వేగాలు ప్రధానాంశాలుగా ఉండనున్నాయి. ఈ సినిమాలో రామ్ చరణ్ పూర్తిగా కొత్త రస్టిక్ లుక్‌లో కనిపించనున్నారు. పాత్ర కోసం ఆయన తన శరీరాకృతిని కూడా ప్రత్యేకంగా మార్చుకున్నట్లు ఇప్పటికే విడుదలైన పోస్టర్లు స్పష్టం చేశాయి.

సెన్సార్ బృందం నుంచి కూడా సినిమాకు మంచి స్పందన వచ్చినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా రామ్ చరణ్ నటన, బుచ్చిబాబు మేకింగ్, ఎమోషనల్ కంటెంట్ ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయని టాక్ వినిపిస్తోంది.

# కాఫీ కప్పులో తుఫాన్

## కరుప్పులో విజయ్ అంటూ ప్రచారం






సూర్య, త్రిష ప్రధాన పాత్రల్లో ఆర్‌జే బాలాజీ తెరకెక్కించిన చిత్రం 'కరుప్పు' తెలుగులో లి'వీరభద్రుడు'లిగా తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి ఆదరణ పొందుతోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయం వైరల్ అవుతోంది. ఇందులో విజయ్ నటించారంటూ ఓ వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది.

ఈ చిత్రంలో లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించిన సూపర్ హిట్ మూవీ లి'లియో'లికు సంబంధించిన రిఫరెన్స్ ఉన్నట్లు నెటిజన్లు గుర్తిస్తున్నారు. లి'కరుప్పు'లిలో వచ్చే ఒక సన్నివేశంలో ఎవరో కాఫీ తయారు చేస్తున్నట్లు చూపిస్తారు. అయితే ఆ కాఫీ తయారు చేస్తున్న వ్యక్తి మరెవరో కాదు.. 'లియో' సినిమాలోని పార్థిబన్ (విజయ్) పాత్రేనని అభిమానులు ఊహించుకుంటున్నారు.

అంతేకాదు, ఈ సన్నివేశానికి ముందు కాఫీ షాప్‌లో సర్వర్ "నీకు స్పెషల్ లియో కాఫీ తెస్తాను" అని చెప్పడం, కాఫీ తయారు చేస్తున్న వ్యక్తిని వెనుక నుంచి మాత్రమే చూపించడం వల్ల విజయ్ అతిథి పాత్రలో నటించారా? అనే చర్చ మొదలైంది.

ఇక్కడ మరో ఆసక్తికర విషయం ఏమిటంటే.. కాఫీ షాప్ సన్నివేశంలో కనిపించిన శాండీ, జననీ ఇద్దరూ విజయ్ నటించిన 'లియో' సినిమాలోనూ కాఫీ షాప్ సీన్‌లో కనిపించారు. దీంతో ఈ సీన్‌పై నెటిజన్లు ఆసక్తికర కామెంట్లు చేస్తున్నారు. "ఈ సీన్ వచ్చినప్పుడు థియేటర్ అరుపులతో దద్దరిల్లిపోయింది" అని ఒకరు కామెంట్ చేయగా.. "ఆ కాఫీ కప్పు, ఆ మేకింగ్ స్టైల్ చూస్తుంటే ఇది ఖచ్చితంగా 'లియో' సినిమాలోని పార్థిబన్ కేఫ్ రిఫరెన్సే. ఆర్‌జే బాలాజీ గట్టి ప్లాన్ చేశాడు" అంటూ మరో నెటిజన్ అభిప్రాయపడ్డాడు.

# అట్లీ – ప్రియ దంపతులకు కూతురు

## 'మియా'గా నామకరణం చేసినట్లు వెల్లడి



తమిళ స్టార్ దర్శకుడు అట్లీ కుటుంబంలో తాజాగా ఆనందం వెల్లివిరిసింది. అట్లీ, ఆయన భార్య ప్రియ దంపతులకు ఇటీవల పండంటి ఆడబిడ్డ జన్మించింది. ఇప్పుడు తమ చిన్నారి కుమార్తెకు పెట్టిన ప్రత్యేకమైన పేరు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.

గత ఏప్రిల్‌లో జన్మించిన తమ కుమార్తెకు అట్లీ దంపతులు 'మియా' అనే పేరును ఖరారు చేశారు. పాప పుట్టిన దాదాపు నెల రోజుల తర్వాత ఆదివారం సోషల్ మీడియా ద్వారా ఈ పేరును అధికారికంగా వెల్లడించారు.

ఈ సందర్భంగా చిన్నారి చేతిని ప్రేమగా పట్టుకున్న ఓ మధురమైన ఫోటోను అభిమానులతో పంచుకున్నారు. "మా హృదయాలకు ఒక కొత్త ఇల్లు దొరికింది. ఆమె పేరు మియా. మా గుండెల్లో అత్యంత పెద్ద స్థానాన్ని సంపాదించుకున్న చిన్నారి దేవత" అంటూ భావోద్వేగంగా రాసుకొచ్చారు.

జపనీస్ భాషలో 'మియా' అంటే అందం, ప్రేమ, పవిత్రమైన సౌమ్యత కలిగిన వ్యక్తి అనే అర్థం వస్తుంది. ఈ విభిన్నమైన పేరు నెటిజన్లను ఆకట్టుకుంటోంది. సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియాలో అట్లీ దంపతులకు అభినందనలు తెలియజేస్తున్నారు.

కాగా, అట్లీ– ప్రియ దంపతులకు ఇప్పటికే ఒక కుమారుడు కూడా ఉన్నాడు. వారి పెద్ద కుమారుడు మీర్ జనవరి 2023లో జన్మించాడు. ప్రస్తుతం అట్లీ, అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ లి'రాకా'లిపై దృష్టి సారించారు.

# అప్పుడు ఇష్టం లేనిది.. ఇప్పుడు అలవాటైంది..

## వైరల్‌గా మారిన కీర్తి సురేశ్ కామెంట్స్





తొలినాళ్లలో కాస్తంత బొద్దుగా కనిపించిన కీర్తి సురేశ్, ఉన్నట్టుండి బాగా తగ్గింది. తను అనూహ్యంగా బరువు తగ్గి కనిపించడంతో ఆపరేషన్లు గట్రా చేయించుకుందంటూ ఎవరికి తోచినట్లు వాళ్లు మాట్లాడారు. సోషల్ మీడియాలో విమర్శలు కూడా ఎదురయ్యాయి. వీటిపై తాజాగా స్పందించింది కీర్తి సురేశ్.

'ఇప్పటివరకూ నా ఫిట్‌నెస్ గురించి ఎవరితో మాట్లాడలేదు. మొదట్లో జిమ్ అనేది నాకు సంబంధించింది కాదు, నా శరీరానికి వ్యాయామం అవసరం లేదు అనే ధోరణిలో ఉండేదాన్ని. కానీ 'మహానటి' తర్వాత వచ్చిన గ్యాప్, నా గురించి నేను ఆలోచించుకునే అవకాశాన్నిచ్చింది. వర్కవుట్లు మొదలుపెట్టి కేవలం 9 నెలల్లో పది కేజీలు తగ్గాను. లావుగా ఉంటానంటూ నన్ను బాడీ షేమింగ్ చేసినవారందరికీ సరైన సమాధానం ఇచ్చాను. ఒకప్పుడు జిమ్ అంటే అస్సలు ఇష్టం ఉండేది కాదు. ఇప్పుడు జిమ్ చేయకపోతే ఏదోలా ఉంటుంది. ఇది అలవాటుగా మారడం బావుంది. ఒకప్పుడు చీరలోనే అందంగా ఉండేదాన్ని. ఇప్పుడు మోడ్రన్ డ్రెస్సుల్లోనూ ప్రశంసలొస్తున్నాయ్' అంటూ చెప్పుకొచ్చింది కీర్తి సురేశ్.

# డేటింగ్‌లో శ్రీలీల, తిలక్ వర్మ?

## రూమర్లను ఖండించిన తల్లి స్వర్ణలత

నటి శ్రీలీల, క్రికెటర్ తిలక్ వర్మ డేటింగ్‌లో ఉన్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలు మరింత జోరందుకోవడంతో శ్రీలీల తల్లి స్వర్ణలత స్పందిస్తూ వాటిని పూర్తిగా ఖండించారు.

"శ్రీలీల పెళ్లికి ఇంకా చాలా సమయం ఉంది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం. ఇలాంటి కథలు ఎలా పుడుతున్నాయో అర్థం కావడం లేదు. ఈ వార్తల్లో అణువంత కూడా నిజం లేదు" అని ఆమె స్పష్టం చేశారు.

ప్రస్తుతం శ్రీలీల తన చదువుతో పాటు నటనలో బిజీగా ఉందని, సమయం దొరికినప్పుడల్లా నీట్–పీజీ పరీక్ష కోసం సిద్ధమవుతోందని తెలిపారు. "ఇలాంటి వ్యక్తిగత విషయాల గురించి ఆలోచించడానికి ఆమెకు ఇంకా ఐదారు సంవత్సరాల సమయం ఉంది" అన్నారు.



2025 డిసెంబర్‌లో శ్రీలీల, తిలక్ వర్మ ఇద్దరూ తిరుమలను సందర్శించడం, వాంఖడే టీ20 మ్యాచ్‌లో శ్రీలీల కనిపించడం.. ఇవన్నీ ఉద్దేశపూర్వకంగా జరగలేదని స్వర్ణలత పేర్కొన్నారు. వాటి ఆధారంగా కథలు అల్లుకోవద్దని కోరారు.

ఇదే తరహాలో గతంలో బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్‌తో శ్రీలీల రిలేషన్‌లో ఉందంటూ వార్తలు వచ్చినప్పుడు కూడా స్వర్ణలత ఖండించారు. "కార్తిక్ ఆర్యన్ తల్లి, నేనూ ఇద్దరం గైనకాలజిస్టులం. మా వైద్య వృత్తి కారణంగా కలుసుకుంటుంటాం. దాన్ని రిలేషన్‌గా ప్రచారం చేయడం దురదృష్టకరం" అని ఆమె తెలిపారు.

# టాక్సిక్ విడుదలలో మరింత జాప్యం

## కారణాలను వెల్లడించిన హీరో యశ్

యశ్ హీరోగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'టాక్సిక్'. ఈ సినిమా విడుదల కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ సినిమా గురించి తాజాగా యశ్ ఓ ఇంటర్వ్యూలో స్పందించారు.

ఈ సినిమా విడుదల విషయంలో హాలీవుడ్ తరహా ప్రణాళికలను అనుసరిస్తున్నామని ఆయన తెలిపారు. "ఇది అందరికీ నచ్చకపోవచ్చు. కానీ నేను ఏం చేసినా అభిమానుల కోసమే" అని అన్నారు.

ఓ హాలీవుడ్ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో యశ్ మాట్లాడుతూ.. "టాక్సిక్ అంతర్జాతీయ స్థాయిలో విడుదల కానుంది. అందుకే అన్ని ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని రిలీజ్ ప్లాన్ చేస్తున్నాం. హాలీవుడ్ విధానాన్ని అనుసరిస్తూ.. ముందుగా సినిమా మొత్తం పూర్తి చేసి, తర్వాత డిస్ట్రిబ్యూషన్‌పై దృష్టి పెడుతున్నాం" అన్నారు.

భారతీయ సినీ పరిశ్రమలో సినిమా ప్రకటించినప్పటి నుంచే ప్రమోషన్స్ మొదలుపెడతారని, కానీ టాక్సిక్



విషయంలో పూర్తి భిన్నంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు.

మొదట ఈ సినిమాను మార్చి 19న విడుదల చేయాలని భావించినప్పటికీ, పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల కారణంగా జూన్ 4కు వాయిదా వేసినట్లు తెలిపారు. తర్వాత గ్లోబల్ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని మరోసారి వాయిదా వేయాల్సి వచ్చిందన్నారు.

సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయిందని, ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి విడుదల చేయాలనే ఉద్దేశంతోనే ఆలస్యం చేస్తున్నామని యశ్ వెల్లడించారు.

# కొరటాల -బాలయ్య కాంబో

## ఆసక్తికర అప్‌డేట్లతో చిత్రసీమలో హాట్ టాపిక్



టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్న కాంబినేషన్లలో ఒకటిగా మారిన నటసింహం నందమూరి బాలకృష్ణ -- దర్శకుడు కొరటాల శివ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్లు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

ఈ క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కబోయే సినిమా కోసం బాలయ్య సరికొత్త మేకోవర్‌లో కనిపించనున్నారనే వార్త అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, చిత్రంలోని సెకండ్ హాఫ్‌లో వచ్చే కీలక ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ కోసం బాలకృష్ణ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించనున్నారట.

ప్రత్యేకంగా ఈ పాత్ర కోసం ఆయన హెయిర్ స్టైల్‌లో మార్పులు చేయనున్నట్లు తెలుస్తోంది. సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ ఆలిమ్ హాకిమ్ ప్రత్యేకంగా బాలయ్య కోసం కొత్త హెయిర్ డిజైన్ రూపొందిస్తున్నట్లు సమాచారం.

కేవలం హెయిర్ స్టైల్ మాత్రమే కాదు, బాలకృష్ణ డ్రెస్సింగ్ స్టైల్‌లో కూడా మార్పులు చేయనున్నారని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు అభిమానులు చూడని విధంగా అల్ట్రా స్టైలిష్ మాస్ లుక్‌లో బాలయ్య కనిపించబోతున్నారనే టాక్ వినిపిస్తోంది.

ఇక సినిమా షూటింగ్ విషయానికి వస్తే.. ఆగస్టు నెలలో ఈ చిత్రం సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉందని తెలుస్తోంది. మొదటి షెడ్యూల్‌ను భారీ యాక్షన్ సీక్వెన్స్‌తో ప్రారంభించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

యాక్షన్‌తో పాటు భావోద్వేగాలకు కూడా సినిమాలో సమాన ప్రాధాన్యం ఉండబోతుందని తెలుస్తోంది. ముఖ్యంగా ఫ్యామిలీ ఎమోషన్స్ కీలకంగా ఉండనున్నాయని, కొరటాల శివ తన స్టైల్‌కు తగ్గట్టుగానే బలమైన సందేశంతో కూడిన కథను సిద్ధం చేశారని టాక్ వినిపిస్తోంది.

# ఆరోగ్య ధాత్రి



# బరువు తగ్గేందుకు ఉపకరించే పానీయాలివే..!

ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌కు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతున్నది. అయితే భోజన సమయాల మధ్య విరామంలో నిర్దిష్ట పానీయాలను తీసుకోవడం ద్వారా జీవక్రియల వేగం పెరిగి, ఆకలి తగ్గించడంతో పాటు హైడ్రేషన్ లెవెల్స్ సరిగ్గా మెయింటెన్ చేసేందుకు ఉపకరిస్తుంది. ఈ డ్రింక్స్‌తో బరువు తగ్గే ప్రక్రియ కూడా సులభతరమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.
ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌ను అనుసరిస్తూనే ఈ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా బరువు తగ్గడంతో పాటు పలు ఆరోగ్య ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చు. జీవక్రియలు వేగం పుంజుకునేందుకు తగినంత నీరు తీసుకోవడం తప్పనిసరి. నీరు అధికంగా తీసుకోవడం ద్వారా ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉండటంతో అతిగా తినేందుకు మొగ్గుచూపరు. ఇక కెటచిన్స్, కేఫిన్ వంటి మెటబాలిజం ప్రేరేపించి, కొవ్వును కరిగించే పదార్థాలు పుష్కలంగా ఉండే గ్రీన్ టీ శరీరానికి మేలు చేస్తుంది.
మీల్స్ మధ్య గ్రీన్ టీ తీసుకోవడం ద్వారా బరువు తగ్గవచ్చు. ఇక బ్లాక్ కాఫీ షుగర్, క్రీమ్ లేకుండా తీసుకుంటే తక్కువ క్యాలరీలు, కేఫిన్ అధికంగా ఉండటం వల్ల మెటబాలిజం మెరుగై బరువు తగ్గేందుకు ఉపకరిస్తుంది. తక్షణ శక్తినిచ్చే కొబ్బరి నీళ్లు కూడా బరువు తగ్గేందుకు, మెటబాలిజం వేగం పుంజుకునేందుకు ఉపకరిస్తాయి. ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్ అనుసరించే సమయంలో తీసుకోవాల్సిన పానీయాల విషయానికి వస్తే..

**వాటర్‌జి**
**గ్రీన్ టీ**
**బ్లాక్ కాఫీ**
**వాటర్ సైడర్ వినిగర్ వాటర్**
**హెర్బల్ టీ**
**ఎలక్ట్రోలైట్ వాటర్**
**కొబ్బరి నీరు**
**లెమన్ వాటర్**





## పిల్లల్లో మైగ్రేన్ నివారణ ఇలా

మైగ్రేన్ (పార్శ్వపునొప్పి) చిన్నపిల్లలకు ఓ సవాలు లాంటిది. పార్శ్వపునొప్పి కారణంగా బడి వేళల్లో పిల్లలు చాలా ఇబ్బందిపడతారు. తరగతిలో ఏకాగ్రత కుదరదు. మూడ్ పాడైపోతుంది. దీన్ని తట్టుకోవడం పిల్లలకు తలకుమించిన పనైపోతుంది. కొన్ని చిట్కాలను అనుసరిస్తే పిల్లలు మైగ్రేన్ బాధ, అసౌకర్యం నుంచి తప్పించుకోవచ్చు.
కారణాలు గుర్తించాలి
మైగ్రేన్ కొన్ని ప్రత్యేకమైన కారణాల వల్ల వస్తుంది. తీవ్రమైన కాంతి, పెద్ద శబ్దాలు, శరీరంలో డీహైడ్రేషన్ వంటివాటితోపాటు చాక్లెట్లు, ప్రాసెస్ చేసిన పదార్థాలతో తయారుచేసిన స్నాక్స్ లాంటివీ కారణం కావొచ్చు. వీటిని గుర్తించి తగినచర్యలు తీసుకోవాలి. తీవ్రమైన కాంతినిచ్చే బల్బులకు దూరంగా కూర్చోవడం, తక్కువ శబ్దం వచ్చేలా పరిసరాలను మార్చుకోవడంతో బడి వేళల్లో మైగ్రేన్ ముప్పును తగ్గించుకోవచ్చు.

### తగినంత హైడ్రేషన్

పిల్లలు తరగతులు, ఆటల్లో పడిపోయి సరిగ్గా నీళ్లు తాగడం మర్చిపోతారు. కాబట్టి బడికి వెళ్లేటప్పుడు నీళ్లసీసా వెంట తీసుకెళ్లమని గుర్తుచేయాలి. రోజులో తరచుగా నీళ్లు తాగుతూ ఉండమని సూచించాలి. బడిలో కూడా నీళ్లు తాగడానికి విరామం ఇవ్వాలి. శరీరంలో తగినంత హైడ్రేషన్ ఉంటే తలనొప్పికి ఆస్కారం ఉండదు.

### విరామం తీసుకోవాలి

తలనొప్పిగా అనిపించినప్పుడు పిల్లలు కాసేపు విరామం తీసుకోవాలి. నిశ్శబ్దంగా ఉండే ప్రదేశంలో కూర్చోవాలి. నొప్పి పోయేవరకు కండ్లకు విశ్రాంతినివ్వాలి.

### ఉపశమన పద్ధతులు

మైగ్రేన్స్‌కు ఒత్తిడి కూడా ఓ కారణమే. బళ్లలో కూడా పిల్లలకు ఒత్తిడి వాతావరణం ఉంటుంది. కాబట్టి, గట్టిగా గాలి పీల్చుకోవడం, విజువలైజ్ చేసుకోవడం లాంటి వ్యాయామాలను పిల్లలు చేస్తూ ఉండాలి. దీంతో ఒత్తిడి కాస్త తగ్గిపోతుంది. తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

### ఆరోగ్యకరమైన స్నాక్స్

తిండి సరిగ్గా తినకపోవడం, చక్కెరలు ఉన్న ఆహారం, ప్రాసెస్డ్ చిరుతిండ్లు కూడా మైగ్రేన్‌కు దారితీస్తాయి. అందుకని పిల్లలకు ఆరోగ్యకరమైన పోషకాలతో కూడిన ఆహారాన్నే పెట్టాలి. మెగ్నీషియం పుష్కలంగా ఉండే గింజలు, ఆకుకూరలు లాంటివి మైగ్రేన్‌ను నివారిస్తాయి. మంచి ఆహారాన్ని నియమిత వేళల్లో తీసుకుంటే తలనొప్పి ముప్పు తగ్గిపోతుంది.



## శనగలకు శాస్త్రీయత ఏమిటి?

హలో మేడం. మొలకెత్తిన శనగలను శ్రావణ మాసంలో వాయనంగా ఇస్తారు. వర్షాకాలం, వేడుకలు నోములు ఎక్కువగా ఉండే ఈ సమయంలో వీటిని పంచడం, తినడం వెనుక ఏమైనా శాస్త్రీయత ఉందంటారా! ఈ సమయంలో ఇలా శనగలు తినడం ఆరోగ్యాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుంది.

**ఓ పాఠకురాలు**

వానకాలంలో వ్యాధులు త్వరగా వ్యాపిస్తాయి. అపరిశుభ్ర వాతావరణం వల్ల ఆహారం త్వరగా కలుషితం అవుతుంది. ముఖ్యంగా మాంసాహారంతో ఈ సమస్య ఎక్కువ. బహుశా అందుకే ఈ పూజల కాలంలో దీన్ని దూరం పెట్టమని పెద్దలు చెప్పి ఉంటారు. చాతుర్మాస్య దీక్షల్లో భాగంగా ఒక నెల ఆకుకూరలు, ఒక నెల పాల పదార్థాలు%ఔ% ఇలా కొన్నిటిని నిషేధించడంలోనూ ఇదే మూలంగా చెప్పొచ్చు. ఎందుకంటే వానకాలం ఆకుకూరలు కూడా బాగా కలుషితం అవుతాయి. నేలకు తక్కువ ఎత్తులో ఉండే వీటి ఆకులు ఎక్కడెక్కడి నుంచో కొట్టుకొచ్చే వాన నీళ్లలో మునుగుతుంటాయి. ఇది ప్రమాదం కలిగించే విషయం. ఇక, సాధారణంగా వానకాలంలో జీర్ణశక్తి మందగిస్తుంది. మాంసం తినం కాబట్టి, ఆ స్థానంలో శరీరానికి శాకాహార ప్రొటీన్ అందించాలి. దానికి శనగలు చక్కని పరిష్కారం.
ఇందులో మాంసకృత్తులతో పాటు, పీచు ఎక్కువగా ఉంటుంది. ఐరన్, కాల్షియం, జింక్, మెగ్నీషియంలాంటి సూక్ష్మపోషకాలూ అందుతాయి. నానబెట్టడం వల్ల ఇందులోని ఫైటిక్ యాసిడ్ స్థాయులు తగ్గిపోతాయి. మాంసకృత్తుల్ని శరీరం శోషించుకోవడాన్ని ఈ యాసిడ్ తగ్గిస్తుంది. నానబెట్టి, ఉడికించి తింటే గ్యాస్ కూడా రాదు. ముఖ్యంగా శనగలు మొలకెత్తడం వల్ల అందులోని పోషక విలువలు అధికమవుతాయి. ఇక, శ్రావణ మాసంలో పూజలు, వేడుకలు అధికంగా ఉంటాయి. ఉపవాసాలు, వేళకు తినలేకపోవడాలు కూడా ఎక్కువే కాబట్టి.. శాకాహారులకు మరింత బలాన్ని చేకూర్చేందుకు శనగలను ఆహారంలో భాగం చేశారని చెప్పొచ్చు. ఇక ఈ శనగల్ని ఎలా తిన్నా మేలే. కాస్త ఉడికించి కీర, క్యారెట్ ముక్కలు జతచేసి సలాడ్‌లాగా తినొచ్చు. లేదంటే పసుపు, జీలకర్ర, ఆవాలు, ఇంగువ, అల్లం ముద్దతో తాలింపు వేసి%ఔ% గుగ్గిళ్లు చేసుకోవచ్చు. ఈ సమయంలో అల్లం, జీలకర్ర, ఇంగువలాంటివి జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే హంగ్‌కర్డ్‌లో%ఔ% ఉడకబెట్టిన శనగలు, క్యారెట్ తురుము, బీట్‌రూట్ తురుము, జీలకర్ర పొడి, ఇంగువ, ఉప్పు, మిరియాల పొడి కలుపుకొని తిన్నా రుచిగా ఉంటుంది. ఇలా రోజుకు ఒక చిన్నకప్పు తినొచ్చు. శనగలు పొట్ట నిండిన భావనను కలిగించి, బరువు తగ్గేందుకూ సాయపడతాయి.

## ఆరోగ్యాన్ని తెంచుకు తిందాం..
## సీతాఫలంతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో!



శావణం వెళ్లింది. భాద్రపదం వచ్చింది. వినాయకుడి పాలవెల్లికి పచ్చిగా వేలాడే సీతాఫలాలు%ఔ% మళ్లీ వారానికల్లా తియ్యగా మారి నోరూరిస్తాయి. మధుర ఫలం అన్నపేరు మామిడి తర్వాత సీతాఫలానికే ఇవ్వాలన్నది ఈ పండు అభిమానుల డిమాండ్. ఇంకోమాట చెప్పాలంటే రెంటికి రెండూ మధుర ఫలాలే%ఔ% అంటారు కూడా. లోపల నలుపు తెలుపులో కనిపించే ఈ పండు ప్రయోజనాలు మాత్రం హెూళీ రంగులంత వైవిధ్యం.
ఆరోగ్యం చెట్లకు కాస్తుందా%ఔ% మనం సంపాదించుకోవాలిగానీ అన్నమాట మనకు నిజమే అనిపిస్తుంది. కానీ, సీతాఫలం విషయంలో మాత్రం దీన్ని కాస్త సడలించవచ్చు. నిజంగా చెట్టుకు తెంచుకు తిని ఆరోగ్యాన్ని సంపాదించుకునేలా బోలెడు పోషకాలు



ఉన్నాయిందులో. యవ్వనంగా కనిపించేందుకు, రోగనిరోధక శక్తి పెంచుకునేందుకు, క్యాన్సర్లను నివారించేందుకు, ఒత్తిడిని చిత్తు చేసేందుకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది.
ఈ పండులో పుష్కలంగా ఉండే విటమిన్-సి, యాంటి ఆక్సిడెంట్లు చర్మాన్ని నునుపుగా యవ్వనంగా ఉంచేందుకు, చర్మ కండరాలను బిగుతుగా ఉండేలా చూసేందుకు సాయపడతాయి.
ఇందులో ఉండే విటమిన్ బి6 మూడ్ బూస్టర్‌గా ఉపయోగపడుతుంది. దిగులు, కుంగుబాటు, ఒత్తిడిలాంటి వాటిని దూరం చేస్తుంది.
ఈ ఫలంలోని పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయి. ఒక కప్పు గుజ్జులో.. రోజువారీ తీసుకోవలసిన దాంట్లో 10 శాతం పొటాషియం, 6 శాతం మెగ్నీషియం ఉంటాయి. ఇవి గుండె కవాటాలను వెడల్పు చేసేందుకు తోడ్పడతాయి. దీనివల్ల అధిక రక్తపోటును నియంత్రించవచ్చు. తద్వారా గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.
ఇందులో పీచు పదార్థాలు ఎక్కువ. చక్కని జీర్ణ వ్యవస్థకు ఇవి తోడ్పడుతాయి. సీతాఫలంలోని కరిగే పీచులు మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు, తద్వారా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడుతాయి.
ఈ పండులో ఉండే క్యాటచీన్, ఎపిక్యాటచీన్, ఎపిగాలో క్యాటచీన్ లాంటి ఫ్లేవనాయిడ్లు క్యాన్సర్ నివారణకు ఉపకరిస్తాయి. మూత్రాశయం, రొమ్ము, పొట్ట, పెద్దపేగు క్యాన్సర్లను నివారించడంలో బాగా సహకరిస్తాయి. ఇందులో ఉండే కారెనాయిక్ యాసిడ్ దీర్ఘకాలికంగా ఉండే వాపుల్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. క్యాన్సర్, గుండెజబ్బుల నియంత్రణలో ఉపయోగపడుతుంది.
నిండైన రంగుల్లో





సాధారణంగా మనం సీతాఫలాన్ని ఆకుపచ్చ రంగు చెక్కు, తెలుపు గుజ్జు, నలుపు గింజలతోనే చూస్తాం. కానీ ఎరుపు రంగులో ఉండే రెడ్ కస్టర్డ్ యాపిల్, ఊదా రంగులో ఉండే పర్పుల్ కస్టర్డ్ యాపిల్, నారింజ గులాబీల కలబోతగా కనిపించే పింక్ బ్లష్ రకాలు ఇందులో చూసేందుకు విభిన్నంగా కనిపిస్తాయి.
ఉష్ణమండల, సమ సీతోష్ణమండల ప్రాంతాల్లో పండే వీటి శాస్త్రీయ నామం అనోనా స్వామోసా. ఈ పండ్లను నేరుగా తినడంతో పాటు జ్యూస్‌లు, స్మూతీలు, ఐస్‌క్రీంలు, మిల్క్ షేక్‌లు, స్వీట్ల తయారీలో వాడతారు. వీటి గింజల నూనెను తలకు ఉపయోగిస్తారు. చర్మ సౌందర్య ఉత్పత్తులు, గాయాలకు రాసే పూతల తయారీలోనూ వాడతారు.
రావణుడు ఎత్తుకుపోయేటప్పుడు సీతమ్మ ధారాపాతంగా ఏడవడం వల్ల నేల మీద పడ్డ కన్నీటి బొట్ల నుంచి ఈ చెట్టు పుట్టడం వల్ల సీతాఫలం అని పిలుస్తారని ఓ జానపద కథ. వనవాస సమయంలో సీతమ్మ ఈ పండ్లను ఇష్టంగా తినడం వల్ల ఆమె పేరు వచ్చిందని మరో గాథ. చలవ చేసే స్వభావం ఉన్నది, చల్లగా ఉండే కాలంలో వచ్చేదీ కనుక శీ(సీ)తాఫలం అంటారనీ చెబుతారు.

## రోజూ ఒక అరటిపండును నెల రోజులు వరుసగా తినండి..



అరటి పండ్లు పోషకాహారంలో భాగంగా తీసుకుంటారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తినగలిగే పండు అరటి పండే. అరటిపండ్లలో విటమిన్-బి3, బి6, బి12 వంటి పోషకాలు
ఉంటాయి. ఇవి మాత్రమే కాకుండా మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. రోజూ ఒక అరటిపండును నెల రోజులు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఊహించని ఫలితాలు ఉంటాయని, కొన్ని వ్యాధులు నయం అవుతాయని అంటున్నారు ఆహార నిపుణులు. అవేంటో తెలుసుకుంటే..
అరటి పండును నెలరోజులు తింటే..
అరటిపండును ఒక నెలపాటు నిరంతరం తినడం వల్ల పొట్టకు చాలా ప్రయోజనం చేకూరుతుంది. ఇది జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధకానికి సంబంధించిన సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.
అరటిపండు బీపీని అదుపులో ఉంచుతుంది. రోజూ ఒక అరటిపండు తింటే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇది మూత్రపిండాల పనితీరును కూడా మెరుగుపరుస్తుంది.
అరటిపండు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇందులో మెగ్నీషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి సహాయపడతాయి.
పోషకాలు..
ఒక మీడియం సైజ్ అరటిపండును రోజూ తింటే దాన్నుండి లభించే పోషకాలు కింది విధంగా ఉంటాయి.
కేలరీలు.. 105
కార్బోహైడ్రేట్స్.. 27గ్రాములు
ఫైబర్.. 3 గ్రాములు
చక్కెరలు.. 14 గ్రాములు
ప్రోటీన్.. 1గ్రాము
సోడియం.. 1.18 మి.గ్రా
పొటాషియం.. 4.22మి.గ్రా
అరటిపండులో కొవ్వులు ఏమీ ఉండవు.
(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

## రాగులు తింటే ఎన్నో లాభాలు?



రాగులు చిరు ధాన్యాలలో ఒకటి. వీటిని ఫింగర్ మిల్లెట్ అని పిలుస్తారు. రాగులలో కాల్షియం, ఐరన్ తో పాటూ బోలెడు పోషకాలు ఉంటాయి. కొన్ని ప్రాంతాలలో రాగులను రాగి సంగటి, రాగి అంబలి తయారు చేసుకుని తీసుకుంటారు. మరికొందరు రాగి రొట్టెలు, రాగి లడ్డులూ, రాగి పిండితో వివిధ రకాల ఆహార పదార్థాలు తయారు చేసుకుని తింటారు. అయిచే రాగులను ఆహారంలో తీసుకుంటే కలిగే ప్రయోజనాలేంటి? తెలుసుకుంటే..
రాగులలో ఐరన్, కాల్షియం, ప్రోటీన్, భాస్వరం, అధిక ఫైబర్ ఉంటాయి. ఇది శరీరానికి ఆరోగ్యాన్ని చేకూర్చడంతో పాటూ మలబద్ధకాన్ని నివారిస్తుంది.
రాగులు సహజమైన గ్లూటెన్ ఫ్రీ ఆహారం. గ్లూటెన్ సైడ్ ఎఫెక్ట్స్ లేదా అలెర్జీ ఉన్నవారు, ఉదరకుహుర వ్యాధి ఉన్నవారు రాగులను తీసుకోవచ్చు. ఇది పోషకాల శోషణను పెంచుతుంది. పాలు తీసుకోలేని వారు రాగులు తీసుకోవండ వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. కాల్షియం, పాస్పరస్, మెగ్నీషియం ను ఇది అందిస్తుంది.
రాగులలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఈ కారణంగా ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది చక్కెరను నెమ్మదిగా రక్తప్రవాహంలోకి విడుదల చేస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న ఫీల్ ఇస్తుంది. అతిగా తినడాన్ని నియంత్రిస్తుంది.
మధుమేహం ఉన్నవారికి రాగులు చాలా అద్భుతమైన ధాన్యం. ఇందులో ఉండే ఫైబర్ కంటెంట్ కార్బోహైడ్రేట్స్ ను నెమ్మదిగా గ్రహించేలా చేస్తుంది. ఇది రక్తంలో షుగర్ లెవల్స్ బ్యాలెన్స్‌గా ఉండటంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే అమైనో యాసిడ్స్ ఇన్సులిన్ నిరోధకతను మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ నియంత్రణకు సహాయపడుతుంది.
రాగులలో పాలీఫెనాల్స్, టానిన్లు, ఫైటేట్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, మెదడు దెబ్బతినడానికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్ ను తొలగించడంలో సహాయపడతాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గించడం ద్వారా క్యాన్సర్, గుండె జబ్బులు, న్యూరోడెజెనరేటివ్ డిజార్డర్స్ వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి.
(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

## రోజూ ఉదయాన్నే ఓట్ మీల్ తింటే ఏం జరుగుతుంది?
### ఆహార నిపుణులు చెప్పిన నిజాలివీ..!





ఆహారం శరీరానికి శక్తి వనరు. ప్రతి ప్రాణికి ఆహారం తప్పనిసరిగా ఉండాల్సిందే. అయితే ఆరోగ్యకరమైన ఆహారంలో చాలా ఎంపికలు ఉన్నాయి. వాటిలో ఓట్ మీల్ కూడా ఒకటి. ఈ మద్య కాలంలో డైటింగ్ చేసేవారు ఎక్కువగా ఓట్ మీల్ ను తీసుకుంటున్నారు. అయితే ఓట్ మీల్ ను ప్రతి రోజూ ఉదాయాన్నే తీసుకుంటే చాలా ప్రయోజనాలు ఉంటాయని ఆహార నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుంటే..

**పోషకాలు..**

ఓట్ మీల్ లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఫైబర్, ప్రోటీన్, ఐరన్, జింక్, మెగ్నీషియం వంటి అనేక విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరానికి పోషణను ఇస్తాయి.

**జీర్ణశక్తి..**

ఓట్ మీల్ లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను సాఫీగా ఉంచుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ ఓట్ మీల్ తీసుకునే వారి జీర్ణశక్తి బలంగా ఉంటుంది.

**బరువు..**

బరువు తగ్గాలని అనుకునేవారు ఓట్ మీల్ తీసుకుంటే చాలా మంచిది. ఇందులో ఉండే ఫైబర్ ఎక్కువ సేపు కడుపును నిండుగా ఉంచుతుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. ఓట్ మీల్ లో భాగంగా తీసుకునే పండ్ల వల్ల శరీరానికి అదనపు ఫైబర్, విటమిన్లు కూడా అందుతాయి. ఇవన్నీ బరువు తగ్గడంలో సహాయంగా ఉంటాయి.

**గుండె ఆరోగ్యం..**

ఓట్ మీల్ లో కరికే ఫైబర్ ఉంటుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**ఎనర్జీ..**

ఓట్ మీల్ లో కార్బోహైడ్రేట్లు కూడా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంలో సహాయపడతాయి. ఉదయాన్నే ఓట్ మీల్ తీసుకుంటే రోజంతా ఎనర్జిటిక్ గా ఉండవచ్చు.
(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)



# ముందు పార్టీ పదవులు..
# తర్వాతే కొత్త మంత్రులు!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- ఇప్పుడున్న పరిస్థితుల్లో పార్టీపై అధిష్టానం ప్రత్యేక దృష్టి!
- కేరళ గెలిచిన ఊపును కొనసాగించాలంటే "రోహిన్ రెడ్డి" లాంటి నాయకులతో కొత్త కమిటీ ఏర్పాటు కావాలి.

## రెండేళ్ల ముందే పార్టీ ఎన్నికల కమిటీ ఏర్పాటుకు రంగం సిద్ధం!

## అధిష్టానం వద్ద పీసీసీ ప్రతిపాదన!

## పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అధిష్టానం పరిశీలనలో వున్న "రోహిన్ రెడ్డి" పేరు!

## పార్టీ పరంగా "రోహిన్ రెడ్డి" సేవలు, ఎన్నికల ముందు "రేవంత్" సర్కార్ కు అత్యంత కీలకం.

## గత ఎన్నికల సమయంలో "సీఎం రేవంత్" కు అడుగడుగునా నీడలా నిలిచిన నాయకుడు "రోహిన్ రెడ్డి".

# "రోహిన్‌రెడ్డి"కి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్!

- కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం మూడేళ్ళ పాటు అహర్నిశలు కృషి చేసిన రోహిన్ రెడ్డి.
- సీఎం రేవంత్ రెడ్డికి ఎన్నికల వేళ అడుగడుగునా తోడుగా నిలిచిన రోహిన్ రెడ్డి.
- సీఎం రేవంత్ ఆదేశాలతో పార్టీ కోసం నిద్రహారాలు లెక్క చేయకుండా పనిచేశారు.
- వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ మళ్ళీ గెలవాలంటే "రోహిన్ రెడ్డి" లాంటి వారి సేవలు పార్టీకి ఎంతో అవసరం.
- రాష్ట్రంలో పార్టీ ప్రక్షాళన కూడా జరగాల్సిన సమయం ఆసన్నమైంది.
- పార్టీ ఎన్నికల టీమ్ ను "సిఎం రేవంత్" ఎంచుకోవాల్సి వుంది.
- మొహమాటాలకు పోతే మొదటికే మోసం వచ్చే పరిస్థితి రావొచ్చు.
- వచ్చే రెండేళ్లు అటు పాలనా పరంగా, ఇటు పార్టీ పరంగా ఎంతో ఒత్తిడితో కూడుకున్న సమయం.
- టైమ్ పాస్ నాయకులకు కాకుండా పనిచేసే వారికి పార్టీ పదవులు ఇవ్వాల్సిన అవసరం వుంది.
- ఎన్నికల కమిటీ కూర్పు చేసుకోవాల్సిన తరుణం కూడా వచ్చేసింది.
- పార్టీ పూర్తి స్థాయి ఎన్నికల కమిటీ నిర్మాణానికి సమయం ఆసన్నమైంది.
- ఈ సారి గెలుపు బాధ్యతలు బలంగా నిర్వహించే టీమ్ వుండేలా నాయకులను ఎంపిక చేస్తున్నారు.
- వచ్చే ఎన్నికలలో గెలవాలంటే పార్టీ పరంగా ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళే వారు కావాలి.
- 2023 ఎన్నికల కమిటీ కంటే ఇప్పుడు మరింత బలంగా నాయకులు వుండాలి.
- పార్టీ మళ్ళీ అధికారంలోకి తీసుకు రావాలి అనే పట్టుదల ఉన్నవారు ఎన్నికల కమిటీలో వుండాలి.
- "సీఎం రేవంత్" కు అత్యంత సన్నిహితులు పీసీసీలో ఉండడం మంచిది.
- కీలక నిర్ణయాలు తీసుకునే సమయంలో ఆంతరంగికులు కొంత మంది వుండాలి.
- ఎన్నికల వ్యూహాలు పక్కాగా అమలు చేసే "రోహిన్ రెడ్డి" లాంటి వాళ్లు కావాలి.
- నాయకులు, కార్యకర్తలను ప్రోత్సహించేలా కొత్త కమిటీ కనిపించాలి.
- ఇప్పటి నుంచే బలమైన ఎన్నికల అడుగులు పడాలి.
- వచ్చే ఎన్నికలలో మరిన్ని ఎక్కువ సీట్లు గెలిపించే బలమైన కమిటీ కావాలి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

హైదరాబాద్, నేటిధాత్రి:

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడు రోహిన్‌రెడ్డికి పిపిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి వరించబోతోంది. పార్టీకోసం కొన్ని సంవత్సరాలుగా ఆయన చేస్తున్న సేవలను పార్టీ జాతీయ నాయకత్వం, అధిష్టానం గుర్తించినట్లు తెలుస్తోంది. పార్టీకోసం ఏ పని అప్పగించినా విజయంతంగా పూర్తి చేసే శక్తి సామర్ధ్యాలున్న నాయకుడిగా ఇప్పటికే రోహిన్‌రెడ్డికి పార్టీలో మంచి పేరు వుంది. గత ఎన్నికల సమయంలో ఆయన పడిన శ్రమ పార్టీలోని నాయకులకు, అధిష్టాన పెద్దలకు కూడా తెలిసిందే. సిఎం. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన నాటి నుంచి ఆయన వెన్నంటే వుంటూ పార్టీ కోసం అహర్నిషలు కృషి చేస్తూ వస్తున్నారు. పైగా సిఎం. రేవంత్‌రెడ్డి పిసిసి. అధ్యక్షుడు అయిన తర్వాత అలుపెరగకుండా పార్టీకోసం పనిచేస్తూ వస్తున్నారు. పార్టీ బలోపేతం కోసం ఎంతో కష్టపడుతున్నారు. గత ఎన్నికల సమయంలో ప్రతి విషయంలోనూ సిఎం.రేవంత్‌రెడ్డికి చేదోడు వాదోడుగా వున్న రోహిన్‌రెడ్డి ఇప్పటి వరకు ఎలాంటి పదవులు ఆశించలేదు. పార్టీకి సేవ చేయడం వరకే పరిమితయ్యారు. అయితే మళ్లీ వచ్చే ఎన్నికల్లో పార్టీని తిరిగి బంపర్ మెజార్టీతో అధికారంలోకి తీసుకురావాలన్న లక్ష్యంతో సిఎం. రేవంత్ రెడ్డి వ్యూహరచన చేస్తున్నారు. రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటై రెండున్నరేళ్లు పూర్తియ్యింది. ఇక ఎన్నికలకు మరో రెండున్న సంవత్సరాలు మాత్రమే వుంది. ఈ సమయంలో ప్రభుత్వంలో ఇంకా ఖాళీగా వున్న మంత్రి పదవులు కూడా భర్తీ చేయాల్సి వుంది. అయితే సహజంగా ఏ ప్రభుత్వమైనా, ఏ ముఖ్యమంత్రి అయినా సరే రెండున్న సంవత్సరాల తర్వాత ఎన్నికల క్యాబినేట్ కూర్పు చేయసుకోవడం కూడా కాంగ్రెస్ పార్టీలో ఆనవాయితీగా వస్తోంది. అధికారంలోకి వచ్చిన తర్వాత రెండున్నర సంవత్సరాలు మంత్రులుగా పనిచేసిన వారి పనితీరును బేరీజును వేసుకొని, కొంత మంది మంత్రులను మార్చడం, కొంత మంది శాఖలను మార్చడం వంటివి సహజంగా జరుగుతుంది. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ఆయా శాఖల మంత్రుల పనితీరు వల్ల పార్టీకి జరిగిన లాభ నష్టాలను కూడా పార్టీ అదిష్టానం పరిశీలించి నిర్ణయం తీసుకుంటూ వుంటుంది. అలాగే ప్రజా ప్రభుత్వంలో కూడా సిఎం. రేవంత్ రెడ్డి తన ఎన్నికల క్యాబినేట్ కూర్పు కూడా చేసుకోవాల్సివుంది. కాకపోతే కాంగ్రెస్ పార్టీలో అటు పార్టీ నాయకత్వం, ఇటు ప్రభుత్వం రెండూ బలంగా వుండేలా చూసుకుంటారు. ప్రభుత్వంలో కీలకంగా పని చేసే మంత్రులే కాదు, పార్టీని సమర్ధవతంగా నడిపే యంత్రాంగం కూడా ఎంతో అవసరం. అలా రాష్ట్ర స్థాయి నుంచి, గ్రామ, వార్డు స్థాయి వరకు పార్టీ నిర్మాణం అనేది జరుగుతూ వుంటోంది. గత ఆరు నెలల కాలంగా రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు పార్టీ నిర్మాణం శరవేగంగా చేపడుతున్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. అందులో భాగంగా రాష్ట్ర పిసిసి ఇటీవలే రాష్ట్ర స్థాయి యంత్రాంగాన్ని ప్రకటించింది. తాజాగా వారం రోజుల క్రితం జిల్లా స్థాయిలో పార్టీ పదవులు పంపకాలు కూడా జోరుగా సాగుతున్నాయి. జిల్లా స్థాయి కమిటీలను ప్రకటించారు. మండల స్థాయి కమిటీలు కూడా కూడా ప్రకటించాల్సి వుంది. తర్వాత గ్రామ స్థాయి క్యాడర్ నిర్మాణం చేపట్టాల్సి వుంది. పనిలో పనిగా రాష్ట్రంలో ఖాళీగా వున్న అనేక నామినేటెడ్ పోస్టుల పండుగ కూడా నిర్వహిస్తున్నారు. ఇలా అన్ని రకాల పదవుల పంపకాలు ఏక కాలంలో చేపడుతూ పార్టీలో ఒక కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారు. పార్టీకూడా పదవులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణం వచ్చేసింది. త్వరలోనే రాష్ట్రంలో పరిషత్ ఎన్నికలు కూడా నిర్వహించాల్సి వుంది. ఆ లోగా రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల పంపకాలు పూర్తి చేసేందుకు కసరత్తు జరుగుతోంది. అయితే ఇవే కమిటీలు ఎన్నికల దాకా సాగాల్సి వుంటుంది. అందుకోసం పార్టీ కోసం పనిచేసే నాయకుల ఎంపికలు జరుగుతున్నాయి. ఎక్కడా ఎలాంటి అసంతృప్తులు ఎదురుకాకుండా, నాయకులు, కార్యకర్తల సమావేశాలు ఏర్పాటు చేసి, మరీ పదువుల పంపకాలు చేపడుతున్నారు. కార్యకర్తల అభీష్టం మేరకు పార్టీ నాయకులను గుర్తిస్తున్నారు. వారికి పదవులు అందిస్తున్నారు. గతంకన్నా భిన్నంగా ఆసారి అలా పదవుల పంపకాలు చేపడుతూ ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుడుతున్నారు. వినూత్నమైన రీతిలో సాగుతున్న ఈ పదవుల పంపకాలు పార్టీ నాయకుల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపుతున్నాయి. పార్టీకోసం పనిచేసిన నాయకుల పదువులు అందడంతో నాయకుల్లో ఆనందాలు వెల్లివిరస్తున్నాయి. గత పదేళ్లపాటు పార్టీని పట్టుకొని వున్నవాళ్లు, పార్టీకోసం త్యాగాలు చేసిన వారిని ప్రత్యేకంగా గుర్తిస్తున్నారు. పైగా కొన్ని జిల్లాల్లో పార్టీలోకి వచ్చిన కొత్త నాయకులను కూడా గుర్తిస్తున్నారు. కాకపోతే పార్టీ కోసం గత పదేళ్ల కాలంగా పనిచేస్తు న్నవారిని ఎక్కువ ప్రాధాన్యతని స్తున్నారు. గత ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం కృషి చేసిన వారికి తగిన గౌరవం కల్పిస్తున్నారు. అందులో భాగంగా రాష్ట్ర స్థాయిలో రోహిన్‌రెడ్డి లాంటి వారికి కూడా పదవులు ఇవ్వాల్సిన అవసరం కనిపిస్తోంది. ఇక ఇది ఎన్నికల కమిటీ అనేది పార్టీ అధిష్టానం తేల్చడమే కాదు, పార్టీ కోసం ఎంత కష్టపడితే అంత భవిష్యత్తు వుంటుం దనేది కూడా స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా రోహిన్‌రెడ్డి విషయానికి వస్తే ఆయన గత ఎన్నికల ముందు, ఎన్నికల సమయంలో కష్టపడిన తీరు అందరికీ తెలిసిందే. సిఎం. రేవంత్‌రెడ్డి పార్టీ పిపిసి. అద్యక్ష బాద్యతలు స్వీకరించిన తార్వత ఆయనతోనే ప్రయాణం చేశారు. సిఎం.రేవంత్ రెడ్డికి అడుగడుగునా అండగా నిలుస్తూవచ్చారు. రాజకీయ నిర్ణయాల అమలు చేస్తూ వచ్చారు. రేవంత్‌రెడ్డి ఆదేశాలను తుచ తప్పకుండా పాటిస్తూ, అనేక కార్యక్రమాలను విజయవంతం చేశారు. మూడేళ్లపాటు సిఎం. రేవంత్‌రెడ్డి సాగించిన పోరాటంలో రోహిన్ రెడ్డి తోడుగా నిలిచారు. సిఎం. రేవంత్‌రెడ్డి ఆదేశాలతో పార్టీకోసం నిద్రాహారాలు మానుకొని పనిచేశారు. పైగా వచ్చే ఎన్నికల్లో మళ్లీ పార్టీ విజయ దుందుభి మోగించాలంటే రోహిన్‌రెడ్డి లాంటి వారి సేవలను మరింత విస్తృతంగా వినియోగించుకోవాల్సి వుంది. పార్టీ పరంగా పటిష్టమైన ఓటు బ్యాంకు కోసం, ఎన్నికల ముందు సర్కారు సేవల ప్రచారాల కోసం పార్టీ నాయకులు ఎంతో కృషిచేయాల్సి వుంటుంది. ప్రభుత్వ కార్యక్రమాలను రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లే యంత్రాంగానికి దిశా నిర్ధేశం చేసేవారు కావాలి. అందుకే రోహిన్‌రెడ్డి సేవలు అత్యంత కీలకమని పార్టీ అధిష్టానం భావిస్తోంది. ఇప్పటి నుంచే వచ్చే ఎన్నికలకు బలమైన అడుగులు పడాలి. వచ్చే ఎన్నికల్లో మరింత మెజార్టీతో పార్టీ గెలవాలి. అందుకోసం రాష్ట్ర స్థాయిలో రోహిన్‌రెడ్డి సేవలు మరింత వినియోగించుకోవాలని పార్టీ అధిష్టానం భావిస్తోంది. అందుకే త్వరలో ఆయనను పిసిసి. వర్కింగ్ ప్రెసిడెంటు, ఎన్నికల కమిటీలో చోటు కల్పించే దిశగా కసరత్తులు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.




**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999